వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 04 జూన్ 2025


## టిబి రోగులకు పౌష్టిక ఆహారం పంపిణీ

రాజంపేట అర్బన్, జూన్ 3 ప్రభాతవార్త



టీబీ ముక్త భారత్ బిజెపి ఆధ్వర్యంలో పౌష్టిక ఆహారం పంపిణీ రాజంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ సహకారంతో టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శేఖర్ మాట్లాడుతూ టిబి వ్యాధిని నిర్మూలించి ఆరోగ్యకరమైన భవిష్యత్తును సృష్టించుకుందామని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ టీబి లేని భారత్గా చూడాలని సంకల్పిం చి టీబీ వ్యాధిగ్రస్తులు అందరిని కూడా ఒక్కొక్కరు ముగ్గురిని, నలుగురిని దత్తకు తీసుకొని వారికి కావా ల్సి న పౌష్టికాహారం అందించి వ్యాధి నుంచి పూర్తిగా తగ్గిపోయే వరకు చూడాల్సి న బాధ్యతను తీసుకోవా ల్సి న అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు హిమగిరి యాదవ్ ,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ, సుబ్రహ్మణ్యం ,టీబీ సూపెర్వైసోర్ జయప్రకాశ్ , ల్యాబ్ సూపెర్వైసోర్ మల్లికార్జున, శివరాం, పెంచలమ్మ పాల్గొన్నారు

## మొరాయిస్తున్న సర్వర్లు

వినియోగధారుల ఇక్కట్లు

దువ్వూరు, జూన్ 03, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 37 చౌక దుకాణంలలో ఈనెల 1వ తేదీ నుండి నూతన పద్ధతిలో వినియోగధారులకు రేషన్ సరుకులు పంపిణి చేస్తున్నారు. అందులో భాగంగా చౌక దుకానపు డీలర్లకు కేటాయించిన వే మిషన్ ల లోని సర్వర్ సక్రమంగా పనిచేయక పోవడంతో రేషన్ కార్డు వినియోగధారులు ఇబ్బందులు పడుతున్నారు. గత మూడు రోజులుగా రేషన్ బియ్యం, చక్కర కొరకు వినియోగధారులు చౌక దుకాణాల వద్ద గంటల తరబడి వేచి ఉన్నారు. సర్వర్లు కొద్దిసేపు పనిచేయడం తర్వాత మోరయించడంతో ఇబ్బందులు పడుతున్నారు. గత మూడు రోజులుగా ఈ సమస్య తలెత్తడంతో అధికారులు కూడా దీని పట్ల స్పందించారు. ఒకటి, రొండు రోజుల్లో సక్రమంగా సర్వర్లు పని చేస్తాయని ప్రస్తుతం కొత్త పద్ధతిలో పంపిణి పనిచేస్తున్నదున కొన్ని ఇబ్బందులు ఉంటాయని భావిస్తున్నారు. ఏది ఏమైనా సర్వేర్లు మొరయించడంతో వినియోగధారులకు ఇక్కట్లు తప్పడం లేదు.

కుంభకోణాల నుంచి ప్రజాదృష్టి మళ్ళించడానికి

# ధర్నాల డ్రామా ఆడుతున్న జగన్ ముఠా

ఐదేళ్లలో 85 హామీలను ఎగనామం పెట్టిన జగన్ సర్కార్

వెన్నుపోటు గొడ్డలి వేటు పేటెంట్ జగన్ రెడ్డిదే

కుంభకోణాల నుంచి ప్రజాదృష్టి మళ్ళించడానికి ధర్నాల డ్రామా ఆడుతున్న జగన్ ముఠా

తొలి ఏడాదిలో 10, శాతం హామీలను కూడా అమలు చేయని జగన్ ప్రభుత్వం

ఏ ప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోనే 70 హామీలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, జూన్ 3 ప్రభాతవార్త

గతంలో జగన్ సర్కార్ తమ పాలనలో 85 హామీలను కూడా అమలు చేయకుండా ఎగనామం పెట్టడం జరిగిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన జింక వెంకట నరసయ్య తన బెరైటీస్ మైల్లో జగన్ తాత రాజారెడ్డికి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా మైండ్ ఓనర్ ని హత్య చేసి ఆ మైన్ ను రాజారెడ్డి కబ్జా చేశాడన్నారు. బీసీలకు వెన్నుపోటుతోనే జగన్ కుటుంబం బెరైటీస్ యజమాని అయ్యారు. కాంగ్రెస్‌ను అడ్డం పెట్టుకుని లక్షల కోట్లు దోచుకుని అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసిపి పార్టీని స్థాపించాడు. శివ కుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్జా చేసి శివ కుమార్ కు వెన్నుపోటు పొడిచాడు. ఎత్తుకొని పెంచిన బాబాయిని గొడ్డలివేటుతో నరికి చంపిన కిరాతకుణ్ణి కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గంటెసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడు. ఐదేళ్ల పాలనలో 85 హామీలు ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడు. మద్యపాన నిషేధం పై మాట తప్పి మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికి వెన్నుపోటు పొడిచాడు. మెగా డీఎస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచాడు. అన్న క్యాంటీన్లు రద్దుచేసి పేదలను కార్మికులను వెన్నుపోటు పొడిచాడు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచాడు. కూటమి పాలనలో తొలి ఏడాదిలోనే 70 హామీలు అమలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే నాలుగు వేల పింఛన్ పెంచి అమలు చేశాం నెలకు రు 2720 కోట్లు ఏడాదిలో రూ 34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. 16.347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి మొదటి సంతకం చేసి మాట నిలబెట్టుకున్నాం. దీపం 2 కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం ఇప్పటికె కోటి సిలిండర్లు ఇచ్చాం ఈ పథకం కోసం ఏడాదికి రూ. 2684 కోట్లు ఖర్చు చేస్తున్నాం. అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టాం. ఇప్పటికీ రూ 1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలోమీటర్లు రోడ్లు వేశాం. మళ్లీ వర్షాలు వచ్చాయి దెబ్బతిన్న రోడ్లను బాగు చేస్తాం ఇది నిరంతర ప్రక్రియ గత ప్రభుత్వం లాగా వదిలేయము. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసి 217 జీవో రద్దు చేశాం. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ 20వేల ఆర్థిక సాయం కింద రూ 2509 కోట్లు ఇప్పటికే అందజేశాం. 203 అన్న క్యాంటీన్లను తెరిచాము. 21, దేవాలయాల్లో నిత్య అన్నదానం చేస్తున్నాం. చెత్త పన్ను రద్దు చేశాం. గత ప్రభుత్వం పన్ను వేసింది కానీ 83 లక్షల టన్నుల చెత్త తీయలేదు. ధాన్యం రైతులకు గల ప్రభుత్వం బకాయి పెట్టిన రూ 1674 కోట్లు విడుదల చేశాం. కూటమి ప్రభుత్వంతో రూ 990 కోట్లు పంచాయతీలకు కేటాయింపు రూ 4500 కోట్లతో గ్రామాల్లో 30 వేల పనులకు శ్రీకారం చుట్టాం. 94 కేంద్రా ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలు పునరుద్ధరించాం. 2025 26 బడ్జెట్లో బీసీల కోసం రూ 47. 456 కోట్లు కేటాయించాం. నాయి బ్రాహ్మణుల వేతనాలు రూ 25 వేలకు పెంచాం. చేనేతలకు జీఎస్టీ ఎత్తివేసాం. పవర్ లూమ్స్ 500 యూనిట్లు హ్యాండ్లూమ్స్ 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించాం. స్వర్ణకారులకు కార్పోరేషన్ ఏర్పాటు చేశాం. సోలార్ విద్యుత్ పథకంలో బీసీలకు 3 కిలో వాట్లకు గాను మొత్తం 98 వేలు సబ్సిడీ అందిస్తున్నాం. అధికారంలోకి వచ్చి తొలి ఏడాదిలోనే 70 హామీలు అమలు చేసిన ప్రభుత్వం మరొకటి లేదు. సంక్షేమం అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అసలైన వెన్నుపోటు దారుడు జగన్ రెడ్డి వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగ అన్నట్టుగా ఉంది జగన్ ముఠా దుష్ప్రచారాలు తిప్పికొట్టి అభివృద్ధి సంక్షేమాన్ని నిలబెట్టుకోవాలి.

## వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి

టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రాజు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు

రాజంపేట అర్బన్, జూన్ 3 ప్రభాతవార్త

వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్ జగన్ రెడ్డి అని, వెన్నుపోటుకు పేటెంట్ ఇస్తే అది జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు ధ్వజమెత్తారు.ఆస్తి కోసం తల్లికి చెల్లికి వెన్నుపోటు, బాబాయి కి గొడ్డలి పోటు ,మెగా డీఎస్సీ అంటూ వెన్నుపోటు,మహిళలకు మద్యం లేకుండా చేస్తానని మాట చెప్పి మడమ తిప్పిన ఘనత జగన్ కి దక్కుతుందని విమర్శించారు. వెన్నుపోటు గురించి మాట్లాడే అర్హత మాజీ సీఎంకు ఏ మాత్రం లేదని స్పష్టం చేశారు. మంగళవారం రాజంపేట టీడీపీ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెన్నుపోటు అంటే జగన్ రెడ్డి కి అన్ని హక్కులు ఉన్నాయని,ఎందుకంటే ఆస్తి కోసం తల్లి, చెల్లి నీ కోర్టు కు ఈడ్చి వెన్నుపోటు పొడవడం,సొంత బిడ్డల చూసుకున్న బాబాయ్ కి గొడ్డలి పోటు తో వెన్నుపోటు పొడవడం,తన స్వార్థం కోసం తనను నమ్ముకున్న వాళ్ళని,అధికారులను జైలు కు పంపేలా అవినీతి తో వెన్నుపోటు పొడవడం, అధికారం కోసం నిరుద్యోగులకు మెగా డీఎస్సీ అంటూ నిరుద్యోగులకు వెన్నుపోటు పొడవడం,మధ్య నిషేధం అంటూ మహిళలకు వెన్ను పోటు పొడిచి మద్యం ద్వారా వేల కోట్లు అవినీతి చెయ్యడం,నమ్మి ఓట్లు వేసిన రాష్ట్ర ప్రజలకు రాజంపేట ప్రజల కు వెన్నుపోటు పొడిచారని విరుచుకుపడ్డారు.అన్నమయ్య డ్యాం ను నిర్మించకుండా కాలయాపన చేయడం చేసిన ఘనత సొంత జిల్లాకు సీఎంగా ఆయనకే దక్కుతుందన్నారు. నమ్ముకున్న నాయకులను,కుటుంబ సభ్యులను,అధికారులను అందరిని వెన్ను పోటు పొడిచి ఐదేళ్ల అధికారం అనుభవించి వెన్నుపోటు ను గుర్తించిన ప్రజల చేతుల్లో ఘోర పలితాలు రుచి చూసి, నేడు ప్రజా పాలనను ఎదుర్కోలేక వెన్నుపోటు అంటూ వెన్ను పోటు బ్రాండ్ అంబాసిడర్ డ్రామా చెయ్యడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో నందలూరు మండల టిడిపి అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు గీతాంజలి రమణ, నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మనుబోలు వెంకటసుబ్బయ్య, సర్పంచ్ కోటయ్య నాయుడు పాల్గొన్నారు.

## ఇష్టానుసారంగా విక్రయాలు

విచ్చలవిడిగా మద్యం షాప్, హోటల్లల్లో మద్యం సేవించడాలు చూసి

చూడనట్టు మద్యం శాఖ అధికారులు

రాయచోటి జూన్ 03, ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని పలు మండలాల్లో మద్యం దుకాణాల్లో విక్రయాలు ఇష్టానుసారంగా సాగుతున్నట్లు ఆ ప్రాంతంలోని పలువురు వాపోతున్నారు. దుకాణాలు తెరవాల్సి న, సమయానికి తెరవాల్సి ఉండగా అదేవిధంగా ముయాల్సి న సమయానికి మూ యాల్సి ఉండగా వారు తెరి సిందే, మూసిందే సమయపాలన లాగా పాటిస్తూ అధికారులను సైతం లెక్కచేయకుండా దుకాణాల్లో ఎప్పుడు పడితే అప్పుడు తెరుస్తూ ముస్తూ వెనుక భాగం నుంచి విక్రయించడమే కాకుండా పలు బెల్ట్ షాపులు కూడా తరలించి విస్తారంగా మద్యం విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా మద్యం బాబులు వారికి అందుబాటులో ఉన్న ప్రతి హోటల్లోనూ మద్యం సేవిస్తూ హోటల్లను మద్యం హోటల్ల లాగ తయారు చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి అయితే అందుకు సంబంధించిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో మద్యం ఎక్కడబడితే అక్కడ సేవించడమే కాకుండా మద్యం దుకాణాలలో కూడా ఇష్టానుసారంగా మద్యం తాగిపిస్తూ తమకు అనుమతులు ఉన్నాయంటూ పలువురు వాదిస్తున్నారు ఏది ఏమైనా అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని రాయచోటి పట్టణంలో కూడా ఈ మద్యం దుకాణాలు వారి తెరిసిందే సమయ పాలనల సాగుతున్నడంతో ఎవరు ఏమీ చేయలేని పరిస్థితి లో అధికారులు కూడా ఉన్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అధికారి వివర ణఈ విషయమై ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారిని వివరణ కోరగా తమ మాట మద్యం దుకాణదారులు వినడం లేదని మీరైనా పేపర్లో రాస్తే అప్పుడు తాము వెళ్లి విజిట్ చేసి వారికి నోటీసులు ఇచ్చి తగు చర్యలైన తీసుకుంటామంటూ సమాధానం ఇచ్చారు.



## జనాభా నిర్వహణ విధానం పోస్టర్ విడుదల..

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప, జూన్ 3 : ప్రభాతవార్త

జనాభా నిర్వహణ విధానం ప్రతి కుటుంబం ముఖ్యం మీ అభిప్రాయం మార్గదర్శకం అనే పోస్టర్ను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా మార్పులను దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేకమైన జనాభా నిర్వహణ విధానాన్ని రూపొందించాలనే ఆలోచన, సామాజిక నిర్మాణంలో చోటుచేసుకుంటున్న మార్పులు తగ్గుతున్నా కుటుంబ పరిమాణం, వృద్ధుల సంఖ్య పెరుగుదల, పిల్లల జనాభా తగ్గుదల, మరియు పని వయస్సు గల ప్రజల జీవనశైలిలో మార్పులు వల్ల ప్రజల అవసరాలు, ఆశయాలు మారుతున్నాయని సూచిస్తున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో, ప్రజల అవసరాలకు ప్రతిస్పందించే విధంగా వ్యూహాలు మరియు విధానాలను అభివృద్ధి చేయడం అత్యంత అవసరం, ప్రభుత్వం చేపట్టిన సమగ్ర అభివృద్ధి నమూనాలో భాగంగా, ఈ సర్వే రాష్ట్ర జనాభా సమతుల్యతపై ప్రజల అభిరుచులు, అవసరాలు మరియు అభిప్రాయాలను తెలుసుకోవడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. మీరు మీ అభిప్రాయాలను QR Code ద్వార పంచుకోవచ్చునని ఇవి ప్రభుత్వానికి కుటుంబాలకు అవసరమైన మద్దతు, ఆరోగ్య సేవల మెరుగుదల అవసరం, మరియు పిల్లలు, మహిళలు, వృద్ధులు వంటి వర్గాలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు అవసరమైన సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి విషయంలో అవగాహన కలిగించడంలో సహాయపడతాయని , అదే విధంగా, ఈ సర్వే యువత తమ భవిష్యత్తును ప్రణాళికాబద్ధంగా నిర్మించుకునేందుకు ప్రోత్సాహం ఇవ్వడమే కాకుండా, ఉద్యోగస్తులు తమ పని మరియు కుటుంబ జీవితం మధ్య సమతుల్యత సాధించేందుకు అవసరమైన మద్దతును అందించడంలో కూడా దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో హజ్రతయ్య పాల్గొన్నారు.



## నా బిడ్డకు నాకు న్యాయం చేయండి..

పోలీసులు ఆశ్రయించిన ఓ మహిళ.. డబ్బుల కోసం వేధిస్తున్నాడు..

లక్కిరెడ్డిపల్లె;జూన్ 03, ప్రభాతవార్త



మండలంలోని కస్తూరి రాజు గారి పల్లి పంచాయతీలోని చాగలగొట్టపల్లి కు చెందిన దేరంగుల సౌజన్య గత ఆరు సంవత్సరాల క్రితం మట్టి గ్రామం బత్తినవాళ్ళ పల్లెకు చెందిన మడితాటి మహేశ్వర్ రెడ్డి అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి ఆ పరిచయం ప్రేమగా మారి ఇద్దరు హైదరాబాదుకు వెళ్లి కొన్ని సంవత్సరాలుగా అక్కడే జీవనం కొనసాగిస్తూ 2023 లో పెళ్లి చేసుకున్నామని బాధితురాలు సౌజన్య తెలిపారు అయితే మా ఇద్దరికీ ఓ బాబు కూడా హైదరాబాదులో ఉన్నప్పుడు జన్మించాడని హాస్పిటల్ లో తన తండ్రి మహేశ్వర్ రెడ్డి అని ఆధారాలు ఉన్నాయని అయితే అయితే గత రెండు సంవత్సరాలుగా తన భార్య కాదని డబ్బులు డిమాండ్ చేస్తున్నడానీ బాధితురాలు వాపోయింది దీనికి తోడు మహేశ్వర్ రెడ్డి అగ్రవర్ణాల కులానికి చెందినవాడు నేను బీసీ కులానికి చెందిన దాని కావడంతో ఇక్కడ కుల వివక్ష చూపుతున్నారని మహిళ వాపోయింది దీంతో తన భర్త తాను కావాలంటూ వారం రోజుల క్రితం రాయచోటి ఎస్పీ కార్యాలయాలలో జిల్లా ఎస్పీ విద్య సాగర్ నాయుడు ను కలిసి న్యాయం కోరగా అక్కడనుండి లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ పంపించారని ఆమె తెలియజేశారు లక్కిరెడ్డిపల్లె పోలీస్ అధికారులు నాకు న్యాయం చేసి నాకు భర్తగా నా బిడ్డకు తండ్రి మహేశ్వరుడిని స్వీకరించాలని ఆమె ఆవేదన చెందారు నాకు న్యాయం జరగకపోతే నా బిడ్డ నేను ఆత్మహత్య చేసుకుంటా అంటూ బాధితురాలు తెలిపింది ఈ విషయంపై లక్కిరెడ్డిపల్లె సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర బాబు ను వివరణ కోరగా విచారణ చేసి బాధితురాలకు సరైన న్యాయం చేస్తామని ఆయన తెలియజేశారు.

## పేద ప్రజల గుండెచప్పుడు సుగవాసి పాలకొండ్రాయుడు

కొత్తపేట రామపురంలో రాయలసీమ రారాజు రాయచోటి పెద్దాయన గారి సంస్మరణ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి జూన్ 03, ప్రభాతవార్త

పేద ప్రజల గుండెచప్పుడు, ప్రజానాయకుడు, పెద్దాయనగా పిలిపించుకున్న మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండరాయుడు బడుగు, బలహీన వర్గాల ఆశాకిరణం అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. మంగళవారం సాయంత్రం రాయచోటి పట్టణంలోని కొత్తపేట రామాపురంలో స్వర్గీయ సుగవాసి పాలకొండ్రాయుడు సంస్మరణ సభను స్థానిక ప్రజలు, నాయకులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రీ రామాపురం ప్రజల ఆహ్వానం మేరకు హాజరైన ప్రసాద్ బాబు కొత్తపేట రామాపురం,మంగళ కాలనీ,తొగట కాలని వాసులతో కలిసి స్వర్గీయ మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజవర్గంలో బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పెద్దాయన పాలకొండ్రాయుడు రాజకీయంగా, ఆర్థికంగా అండగా నిలిచారన్నారు. పాలకొండరాయుడుతో తమకున్న అనుబంధాన్ని కొత్తపేట రామాపురం వార్డు ప్రజలు పాత రోజులను గుర్తు చేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. తన తండ్రి వేసిన అడుగుజాడల్లోనే ముందుకు వెళ్లి బడుగు, బలహీన వర్గాలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ మీకు ఏ అవసరం వచ్చినా నేనుంటానంటూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పెరికల రెడ్డన్న, గౌనిపల్లి శ్రీనివాసులు, తుమ్మగింజల వెంకటరమణ, కౌన్సిలర్ భాస్కర్, మాజీ కౌన్సిలర్ రాంమోహన్, గుట్టబాబు, జయసింహారెడ్డి, సుబ్బారెడ్డి, గుండ్లపల్లి వెంకటేసు, రిటైర్డ్ కానిస్టేబుల్ నాగభూషణం, ఎల్ఐసి శ్రీనివాసులు, గున్నికుంట్ల బలరాం, పురం రెడ్డయ్య, ఎర్ర శివ, రామాపురం శివ, అంగడి సాయి, సంకారపు శ్రీనివాసులు, హసనాపురం నాగభూషణం, పోతల ఈశ్వరయ్య, షబ్బీర్, వీరబల్లి ఆంజనేయులు, భాస్కర్, కోళ్ల ఆంజనేయులు, గోరంట్ల రాధా, గున్ను శ్రీనివాసులు, నరేష్, ఆటో సూరి, అంగడి ప్రసాద్, మాలేపురి భాస్కర్, హర్ష, వేంకటాద్రి, దిలీప్, చంటి, పసుపులేటి సురేంద్ర, పాల్గొన్నారు.








## చెరువులకు సోమశిల జలాలు మళ్లించాలని వినతి

రాజంపేట అర్బన్, జూన్ 3 ప్రభాతవార్త

సోమశిల వెనుక జలాలతో నియోజకవర్గంలోని అవకాశం ఉన్న చెరువులను నీరు నింపి సస్య శ్యామలం చేయాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మేడ విశేఖర్ రెడ్డి కలిసి కోరారు. మంగళవారం మంత్రి చాంబర్లో కలిసి వెనుక జలాలు చెరువులన్నిటికీ నీటిని అందిస్తే రైతులు సుభిక్షంగా పంటలు సాగు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారని విజయ్ శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బి.హరిప్రసాద్ , టంగుటూరు ఎంపీటీసీ భవనబోయిన పెంచలయ్య, లేబాక గ్రామ సర్పంచ్ లంకయ్య గారి నరసయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.





## గుర్తుతెలియని వాహనం ఢీకొని భార్యా, భర్తలకు త్రీవ గాయాలు

సిద్ధవటం జూన్ 3 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో భార్యాభర్తలకు బలమైన గాయాలు తగలడంతో హటాహుటిన గ్రామస్తులు మెరుగైన వైద్య సేవలు కోసం 108 వాహనంలో కడప రిమ్స్ తరలించారు స్థానికుల కథనం మేరకు,భాకరాపేట గ్రామం చెందిన, నల్లగొండ చిన్నయ్య, వెంకటమ్మ, అనే భార్యాభర్తలు ఇరువురు సోమవారం రాత్రి బాకరాపేట శివాలయం దేవస్థానం దగ్గర హైవే రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో చెన్నయ్య కు తలకు బలమైన గాయం, వెంకటమ్మ ఎడమ కాలు పూర్తిగా విరిగిపోయిందని మెరుగైన వైద్య సేవలు కోసం సోమవారం రాత్రి అంబులెన్స్ లో కడప రిమ్స్ తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు జరిగిన ఘటనపై సిద్ధవటం మండల ఎస్సై మహమ్మద్ రఫీ వివరణ కోరగా ఢీకొన్న వాహనం ఆచూకీ కోసం సమీప ప్రాంతాల్లో ఉన్న సిసి పుటేజులు పరిశీలిస్తున్నామని హైవే రోడ్డు దాటేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండి వాహనాల రాకపోకలు గమనించి రోడ్డు దాటాలని తెలిపారు

## జిల్లా సమగ్ర సమాచారంతో "గ్రామదర్శిని"..!..

కడప, జూన్ 3 : ప్రభాతవార్త

జిల్లా సమగ్ర సమాచారాన్ని మరింత సులబతరంగా తెలుసుకునేందుకు "గ్రామదర్శిని" అనే ప్రత్యేక యాప్‌ను రూపొందించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీ ధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. జిల్లాకు సంబంధించి సమ గ్రమైన సమాచారాన్ని ప్రజలు సులభంగా తెలుసుకునే అంశంపై... అమరావతి నుండి వచ్చిన యాప్ డెవలపర్స్, సంబందిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జూమ్ ద్వారా జేసీ అదితిసింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ.. జిల్లా యొక్క సమాచారాన్ని, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విశ్వ వ్యాప్తం చేసే దిశగా.. ఒకే చోట జిల్లాకు సంబంధించిన అన్ని రకాల సమాచారాన్ని.. ప్రజలు సమగ్రంగా, సులు వుగా తెలుసుకునేందుకు "గ్రామదర్శిని" అనే యాప్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. గ్రామ స్థాయి నుండి మండల, డివిజన్, జిల్లా స్థాయి వరకు ఈ యాప్ ద్వారా అన్ని శాఖలకు సంబంధించిన సమాచారాన్ని సులువుగా తెలుసుకోవచ్చున్నారు. గ్రామ దర్శిని (గ్రామ మానిటరింగ్ సిస్టమ్) యాప్ ద్వారా.. గ్రామాల్లో డోర్ టూ డోర్ చెత్త కలెక్షన్, ఎస్డబ్ల్యుపిసి, ల్యాండ్ సర్వే, విలేజ్ మ్యాపు, ఆడంగల్, దీపం గ్యాస్ సరఫరా, గ్రామీణ నీటి సరఫరా, పౌరసరఫరాల వివరాలు, వివిధ పౌర సేవలకు సం బంధించిన సమాచారాన్ని తెలుసుకోవచ్చున్నారు. ఈ గ్రామ దర్శిని తోపాటు.. పోస్టల్ మానిటరింగ్ సిస్టం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, వెండర్ కనెక్ట్ వంటి యాప్ లను ఎన్.ఐ.సి. సెంటర్ సహకారంతో.. జిల్లా వెబ్ సైట్ నందు, ప్లే స్టోర్ నందు కుడా డౌట్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. కాగా.. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంకు సంబంధించి రూపొందించిన యాప్ నిర్వహణ, పర్యవేక్షణ సంబంధించిన అంశంపై.. పిపిటి ద్వారా డెవలపర్స్ జిల్లా కలెక్టర్ కు వివ రించగా యాప్ డిజైన్, ఫీచర్స్, పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా జిల్లా కేంద్రం కడపలో.. పలు పాఠశాలలు, హాస్టళ్లలో ఇప్పటికే సిద్ధం చేసిన సెంట్రలైజ్డ్ ఆటోమేషన్ ఆఫ్ కిచెన్స్ (మో డల్ కిచెన్) ద్వారా రానున్న విద్య సంవత్సరం నుండి యాప్ ద్వారా నిర్వహణ, పర్యవేక్షణ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో హాజరతయ్య, డీఈవో శంశుద్దిన్, ఆగ్రోస్ డిఎం, ఎడిపి జిల్లా పర్యవేక్షకులు జోయల్ విజయ్ కుమార్, ఎస్ఎస్ఏ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

### బోధనలో నూతనత్వం అవసరం, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం వెల్లడి.

రాయచోటి జూన్ 3 ప్రభాతవార్త

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని బోధనలో నూతనత్వంతో మెరుగైన ఫలితాలను సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం సూచించారు. మంగళవారం ఉదయం స్థానిక డైట్ విద్యా కేంద్రంలో ప్రారంభమైన డిస్టిక్ రిసోర్స్ పర్సన్ ల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో అకడమిక్ క్యాలెండర్ ప్రకారం విద్యా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అందుకోసం అకడమిక్ క్యాలెండర్ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి పాఠశాల స్థాయిలో నిర్వహించే అన్ని పరీక్షలకు ఒక్కొక్క సబ్జెక్టుకు ఒక మూల్యాంకన పుస్తకాన్ని విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. అందులోనే విద్యార్థులు సమాధానాలను రాయవలసి ఉంటుందన్నారు. పాఠ్యపుస్తకాలలోని కఠిన భావనలపై అవగాహన పెంపొందించుకునేందుకు ఉపాధ్యాయుల కరదీపిక తోడ్పడుతుందన్నారు. ఉపాధ్యాయులపై యాప్ ల భారం తగ్గించేందుకు "లీప్ యాప్" ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. జిల్లా రిసోర్స్ పర్సన్ లు అందరూ శిక్షణ పొందిన తర్వాత మండల, డివిజన్ స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వవలసి ఉంటుందన్నారు. కాబట్టి మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్ అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ సుజన్, డైట్ ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ బాబు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరాజు, డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి, డిసిఇబి కార్యదర్శి నాగముణి రెడ్డి, ప్రధానోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లాలోని 274 మంది తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం సాంఘిక శాస్త్రం సబ్జెక్టుల రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.




## ఏపీఐడిసి చైర్మన్ ప్రమాణ స్వీకారం లో అతికారి కృష్ణ

రాజంపేట అర్బన్, జూన్ 3 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా తూర్పుగోదావరి జిల్లా మండపేట జనసేన పార్టీ ఇంచార్జ్ వేగుళ్ల లీలా కృష్ణ ప్రమాణ స్వీకారోత్సవంలో రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ అన్నమయ్య జిల్లా సమన్వయకర్త అతికారి కృష్ణా పాల్గొన్నారు. విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సమగ్ర జలవనరుల నిర్వహణ,రైతు శిక్షణ కేంద్రంలో సోమవారం ఉదయం ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గరికిపాటి శివశంకర్ , అన్నమయ్య జిల్లా నాయకులు కేఎస్ నరసింహ , జోగినేని మణి , కోలా సోమశేఖర్ , పోతుల సాయినాథ్ , గడేకుల రమణ , పసుపులేటి గంగయ్య , గంగాధర్ (చిన్న రాయల్), హరిప్రసాద్, కుంట గోపీనాథ్,దూడల మణి కుమార్, ముప్పిరిశెట్టి విజయ్, కోట జగన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పదిమంది పేకాట రాయుళ్ల అరెస్ట్.

కె.వి పల్లి, జూన్ 3 ప్రభాతవార్త:

కె.వి పల్లి మండలంలోని, నూతన కాలువ పంచాయతీ, నూతన కాలువ మామిడి తోట వద్ద పేకాట ఆడుతున్న 10 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 42,140 రూపాయల, పేక ముక్కలను స్వాధీన పరుచుకుని గేమింగ్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేసినట్లు కె.వి పల్లి సబ్ ఇన్స్పెక్టర్ వి.చిన్న రెడ్డప్ప తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ వారికి అందజేయాలని ప్రజలను కోరారు.

## శ్రీ మహంకాళి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న నల్లేరు విశ్వనాథ రెడ్డి

పోరుమామిళ్ల రూరల్, జూన్ 3ప్రభాతవార్త:



బి. కోడూరుమండలం రాజుపాలెం గ్రామంలో గల శ్రీ మహంకాళి (అంకాలమ్మ) వారి బ్రహ్మోత్సవాల (తిరుణాల) సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానము మేరకు మంగళవారం బద్వేల్ నియోజకవర్గ వైయస్సార్సీపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి బి. కోడూరు మండల నాయకులు బి. దుగ్గిరెడ్డి, బద్వేల్ నియోజకవర్గ వైయస్సార్సీపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చేయూత మార్ట్ లాభాలు ఎటుపోతున్నాయి

ఖాజీపేట, జూన్ 03, ప్రభాతవార్త:



మండలంలో డ్వాక్రా మహిళలని భాగస్వాములను చేస్తూ ఏర్పాటుచేసిన మహిళా చేయూత మార్ట్ అర్జిస్తున్న లాభాలు ఎక్కడికెళ్తున్నాయి అంటూ ఖాజీపేట మండల వైకాపా కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఖాజీపేట మండలంలో 2022 అక్టోబర్ న మండలంలోని పొదుపు సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేస్తూ వారి వద్ద నుంచి పెట్టుబడిగా దాదాపు 24 లక్షల రూపాయలను సేకరించి మహిళ చేయూత మార్ట్ ని ప్రారంభించారు. మహిళా మార్ట్ ఏర్పాటు చేసి దాదాపు మూడు సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటివరకు మహిళా మార్ట్ యొక్క స్థితిగతులని, ఆదాయ వ్యయాలను గ్రూప్ సంఘాలకు వివరించకపోవడం మరియు మార్ట్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని గ్రూపు సభ్యులకు పంచకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం అన్ని ఖర్చులు పోను దాదాపు 15 లక్షల పైచిలుకు ఆదాయం మార్టుకు లభించిందని అధికారులు తెలియచేశారనీ ఈ ఆదాయాన్ని గ్రూపు సభ్యులకు పంచాల్సిందిగా వెలుగు అధికారులని కోరగా మే నెల చివరి లోపల ఆదాయాన్ని సభ్యులకు పంచుతామని తెలియజేశారని కానీ ఇప్పటివరకు గ్రూప్ సభ్యులకు ఒక్కరికి కూడా ఒక్క రూపాయి కూడా ఆదాయాన్ని పంచిన దాఖలాలు లేవని వెంటనే అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టి మహిళలకి న్యాయం చేయాల్సిందిగా అధికారులకు కోరారు.

## మేడికుర్తిలో వికసిత్ భారత్ కార్యక్రమం

కలికిరి, జూన్ 3, ప్రభాతవార్త:

కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి ఆధ్వర్యంలో మేడికుర్తి గ్రామంలో మంగళవారం వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం నిర్వహణను కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి సమన్వయకర్త డా.కె.మంజుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేవీకే సమన్వయకర్త మంజుల మాట్లాడుతూ కేవీకే యొక్క ముఖ్య ఉద్దేశాల గురించి విత్తనశుద్ధి, జీవన ఎరువుల వాడకం, వేరుశనగ, వరి, కంది రకాల గురించి అంటు మొక్కల గురించి మరియు భూసార పరీక్షల ప్రాముఖ్యత మొదలగు అంశాల గురించి వివరించారు. వ్యవసాయాధికారి మమత పచ్చిరొట్టె ఎరువుల వాడకం, ప్రభుత్వ పథకాల గురించి చర్చించారు. పశు వైద్యాధికారి డా.గిరినాథ్ నట్టల నివారణ, టీకాలు వేయించడం, పాడి రైతులకు ఉపయోగపడే పథకాల గురించి, దాణా ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఆత్మ, బీటీఎం శ్రీ అమృత్‌కుమార్, ఆత్మ ద్వారా అందించే ఎసేవల గురించి తెలిపారు. ఉద్యానాధికారి సుకుమార్, ఉద్యాన విభాగానికి సంబంధించిన పథకాల గురించి, మామిడికొమ్మల కత్తిరింపులు, ఫ్రూట్ కవర్ వాడకంపైన అవగాహన కల్పించారు. ఉద్యాన విశ్వ విద్యాలయం నుంచి వచ్చిన డా.రాజా నాయక్ జామ తోటలు, అంజీర, అల్లనేరేడు లాంటి పంటలను ప్రోత్సహించాలని, బొప్పాయిలో తెగుళ్ల యాజమాన్యం, టమోటలో ఎరువుల వాడకం, మరియు గులాబీ కనకాంబరం, సంపంగిలో ఈ ప్రాంతానికి అనువైన రకాల గురించి వివరించారు. చివరిగా పశువైద్య శాస్త్రవేత్త, డా.కె.నవీన మాట్లాడుతూ పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పొదుపువాపు యాజమాన్య పద్ధతుల గురించి చర్చించారు.

## సుపరిపాలన ఏడాది పోస్టర్ ఆవిష్కరణ




వేంపల్లి జూన్ 03( ప్రభాత వార్త)

ఉమ్మడి కడప జిల్లా, పులివెందుల నియోజకవర్గం, వేంపల్లి పట్టణం జనసేన పార్టీ కార్యాలయము లో కూటమి పాలన మొదలై ఏడాది అయిన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 4వ తేదిన "సుపరిపాలన మొదలై ఏడాది" అనే కార్యక్రమం చేపట్టాలని జనసేన శ్రేణులను ఆదేశించారు ఈ సంద ర్భంగా కార్యక్రమానికి సంబంధించి న పులివెందుల నియో జకవర్గ పోస్టర్ ను ఆ నియోజకవర్గ సీనియ ర్ నేత డా దాసరి రవిశంకర్ మంగళవారం ఆవిష్కరించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూరా ష్ట్రానికి దక్కిన మహర్దశకు ప్రతీక గా జనసేనాని ఆదేశాల మేర కు తన ఆధ్వర్యంలో ఈ నెల 4 వ తేదీన ఉదయం రంగవల్లులతో మన ముంగిళ్లను అలంకరించి, సాయంత్రం దీపాలను వెలిగించి సంక్రాంతి దీపావళి కలబోసిన వేడుక చేసుకుందామని ఆయన అన్నారు. ఆరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత పాలన వల్ల గాడి తప్పిన రాష్ట్రానికి విముక్తి లభించిందని చెప్పారు.రాజధాని లేని సమస్య ఒక కొలిక్కి వచ్చిం దని తెలిపారు. రాష్ట్రానికి రెండు కళ్ళ లాంటి అమరావతి, పోలవరం అభివృద్ధికి చర్యలు సుగమమ య్యానని చెప్పారు ఈ కార్యక్ర మంలో లక్ష్మణ రెడ్డి, రమణయ్య, చెన్న క్రిష్ణా రెడ్డి నారాయణ, గంగ రాజు, రామాంజనేయులు, లక్ష్మ య్య తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

దువ్వూరు, జూన్ 03, ప్రభాతవార్త:

దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలు వచ్చేది వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ లు సురేష్ బాబు, వికసిత, హేమలతలు అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశా, ఆరోగ్య సిబ్బందిచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, డీఎమ్ హెచ్ఓ ఆదేశాల మేరకు ఈనెల 21వ తేదీ వరకు యోగ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. మలేరియా, ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష, శిశు సురక్షణ, అతిసారా వ్యాధి, సీజనల్ వ్యాధుల గురించి చర్చించారు. ప్రస్తుతం వర్షాలు వస్తున్నందున మలేరియా జ్వరాలు వచ్చే అవకాశం ఉందని అందువల్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో వైద్య సిబ్బంది రాజగోపాల్, శాంతకుమారి, సువర్ణ, వీరాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలి.




బ్రహ్మంగారిమఠం జూన్ 3 ప్రభాతవార్త:

దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిహెచ్ఓ సాంబశివారెడ్డి ప్రజలను కోరారు.బ్రహ్మంగారిమఠం పిహెచ్సి లో మంగళవారం మలేరియా మాసోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివారెడ్డి మాట్లాడుతూ రాబోవు వర్షాకాలంలో దోమల బెడద ఉన్నందున గ్రామంలోని ప్రజలు దోమతెరలు వాడి మలేరియా,డెంగు తదితర వ్యాధుల నుండి కాపాడుకోవాలని సూచించారు.అలాగే సిబ్బందికి కూడా రాబోవు రోజుల్లో తీసుకోవలసిన చర్యల గురించి తగు సూచనలు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి హెచ్ఈఓ నరసింహారెడ్డి, హెల్త్ సూపర్వైజర్ రవణమ్మ,హెల్త్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, ఎంఎల్ హెచ్ పి లు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాతీర్పును అప్పుడే మరిచారా

### ; వైసిపి వెన్నుపోటు కార్యక్రమం పై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే

బద్వేలు, జూన్ 3, ప్రభాతవార్త

వెన్నుపోటు గొడ్డలి వేటు పేటెంట్ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దేనని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డిలు మండిపడ్డారు. మంగళవారం రాత్రి నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వానికి ప్రజలిచ్చిన తీర్పును అప్పుడే మరిచారా అని,జగన్ వైరస్ ను ఓటు అనే శానిటైజర్ తో ప్రజలు ప్రక్షాళన చేసి ప్రశాంతంగా ఉన్నారన్నారు. ఇప్పుడు ప్రభుత్వంపై లేని పోనీ ఆరోపణలు చేస్తూ గేలి చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి జగన్ అండ్ కో ధర్నాల డ్రామా ఆడుతోందని విమర్శించారు. తొలి ఏడాది 10 శాతం హామీలను కూడా అమలు చేయని జగన్ ప్రభుత్వం, ఐదేళ్లలో 85 శాతం హామీలకు ఎగనామం పెట్టార న్నారు. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని కూటమి ప్రభుత్వాన్ని గేలి చేస్తారన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ను అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు దోచుకుని. అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీని స్థాపించారన్నారు. ఎత్తుకొని పెంచిన బాబాయిని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధాన్ని వెన్నుపోటు పొడిచారని మండి పడ్డారు. సంక్షేమం, అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు చంద్రబాబని కొనియాడారు. అసలైన వెన్నుపోటుదారుడు జగన్ రెడ్డి వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్న చందంగా ఉందన్నారు.

## జ్యేష్ట మాసంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

బద్వేలు అర్బన్ ,జూన్ 3, ప్రభాతవార్త :

పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి జ్యేష్టమాసం మొదటి మంగళవారం పురస్కరించుకుని స్వామివారికి అభిషేకం, సిందూరం అర్చన, ఆకుపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయదాతలుగా తుమ్మ పెంట సురేష్‌బాబు,సతీమణి జయప్రదాదేవి కుటుంబ సభ్యులు, కందుకూరి పీరయ్య సతీమణి జయలక్ష్మి, రమణమ్మ కుటుంబ సభ్యులు,స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే అబయాంజనేయ స్వామి వారిని పలువురు భక్తులు భక్తి, శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయనిర్వాహకులు వివి. రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.



## గరుడ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీనివాసుడు

బద్వేలు అర్బన్ ,జూన్ 3, ప్రభాతవార్త :

పట్టణంలోని నెల్లూరురోడ్డులోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవరోజు మంగళవారం ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఈవో రామలింగారెడ్డి మరియు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలను కన్నుల పండువగా నిర్వహించారు.ఇందులో భాగంగా గరుడ వాహన సేవను నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం చతుర్థాన మూలమూర్తి హోమం, ఉత్సవ బలి తో పాటు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే సాయంత్రం స్వామివారినిగరుడ వాహనంపై ఊరేగించారు. స్వామివారి ఊరేగింపు వెంట బాబు మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాటం పలువురిని ఆకట్టుకుంది. స్వామివారి గ్రామోత్సవాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని కాయకర్పూరం అందించి అడుగడుగునా నీరు వారుపోసి తమ భక్తిని చాటుకున్నారు. పలువురు భక్తులకు ఆలయ కమిటివారు ప్రత్యేక తీర్థ, ప్రసాదాలను అందించారు. అనంతరం ఆలయ అభివద్ధికి సహకరించిన పలువురిని స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కొవ్వూరు వెంకట నారాయణరెడ్డి, జొన్నలగడ్డ శ్రీధర్, గాజులపల్లె సుభద్రమ్మ, వేముల సుజాత, గంజికుంట మల్లేశ్వరి, పసుపులేటి సరస్వతి, ఆలయ సిబ్బంది రాజు, సాంబయ్య, యాదాళ్ల క్రిష్ణమూర్తి, కొండారెడ్డి, రామకోటిరాజు, జయరామిరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.









## అతిసారం న్యూమోనియాపై అవగాహన



తొండూరు జూన్ 3 (ప్రభాతవార్త):

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరు యందు డాక్టర్ ఆరిపుల్లా ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమము పర్యవేక్షణ కొరకు నేషనల్ హెల్త్ మిస్ జిల్లా ప్రోగ్రాం మేనేజింగ్ ఆఫీసర్ డాక్టర్ శశిభూషణ్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరు ను ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రికార్డులు,నివేదికలు పనితీరు ను తనికీచేసారు. ఆశా కార్యకర్తలతో సమావేశమయ్యారు, చిన్న పిల్లల్లో వచ్చే అతిసారం, న్యుమోనియా లాంటి వ్యాధుల నివారణ,పై వ్యాధుల ద్వారా సంభవించే శిశు మరణాల నివారణ గురించి, నోటి ద్వారా తాగే ORS ద్రావణం ఉపయోగాలు, వాడే విధానం గురించి తెలియ చేసారు. డయేరియా వ్యాధి ద్వారా సంభవించే పిల్లల మరణాల చర్యలు అధికారిని విజయ, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, సూపర్ వైజర్ మరియు హెల్త్ అసిస్టెంట్స్ సతీష్,పుల్లమ్మ, సహనాజ్, చుక్రూ, వరలక్ష్మి, గౌరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతారాంపేటలో గంగమ్మ జాతర నేడే

పుల్లంపేట జూన్ 3 (ప్రభాతవార్త)

మండలం టీవీఎన్ఆర్ పురం రెవెన్యూ గ్రామంలోని సీతారాంపేట గ్రామంలో నేడు గంగమ్మ జాతర జరుగుతుందని కార్యనిర్వాహకులు బోడవెంకటరమణ, నూకల శ్రీహరిలు తెలిపారు. నాలుగో తేదీ బుధవారం ఉదయాన్నే అమ్మవారికి ప్రత్యేక అలంకరణ భజన కార్యక్రమాలు హారతి కార్యక్రమం 9 గంటలకు చల్ల కార్యక్రమం సాయంత్రం నాలుగు గంటలకు పోతుల రాజు స్వామి గ్రామోత్సవం రాత్రి 10 గంటలకు విడుదనుండి శ్రీ గంగమ్మ తల్లిని వైభవేతంగా మేళతాడాలతో అత్యంత వైభవంగా ఊరేగింపుగా అమ్మవారిని ఊరేగింపుగా గంగమ్మ దేవస్థానం వద్దకు చేర్చి అర్ధరాత్రి 12:30 గంటలకు అమ్మవారిని గద్దెపై ప్రతిష్ఠించడం జరుగుతుందన్నారు జూన్ 5వ తేదీన గురువారం అమ్మవారి మొక్కులు తీర్చుకునే కార్యక్రమం,దర్శనం ప్రారంభమవుతుందన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు.

## శ్రీ చైతన్య విద్యార్థికి 412వ ర్యాంకు

మదనపల్లి క్రైమ్ జూన్ 3 ప్రభాతవార్త.



దేశంలోని అత్యున్నత విద్యాసంస్థలైన ఐఐటీల్లో ప్రవేశానికి నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షా ఫలితాల్లో మదనపల్లి శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పూర్వపు సిబ్యాచ్ విద్యార్థి యం. ఎ. మహమ్మద్ ముదసిర్ అద్భుత ప్రతిభ కనబరిచారు. ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీ లో 412వ ర్యాంకు సాధించి అన్నమయ్య జిల్లాకే గర్వకారణంగా నిలిచారని తిరుపతి జోన్ ఏజీఎం జి. సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ఆర్ఐ పి. శ్రీధర్ మాట్లాడుతూ, తమ సంస్థ అందిస్తున్న సి ఐకాన్ ప్రోగ్రాములు, విద్యార్థుల నిరంతర సాధనతోనే శ్రీ చైతన్యకు పోటీలేదని మరోసారి రుజువైందన్నారు. ఈ విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, విద్యార్థి మహమ్మద్ ముదసిర్‌ను, అతని తల్లిదండ్రులను సన్మానించారు. విద్యార్థి తల్లిదండ్రులు ప్యారేజాన్, మెహతాజ్ లు మాట్లాడుతూ, శ్రీ చైతన్య విద్యాసంస్థల నాణ్యమైన బోధన, క్రమశిక్షణ తమ కుమారుడి విజయానికి దోహదపడ్డాయని ప్రశంసించారు. తమ కుమారుడికి లభించిన ఈ అద్భుత ర్యాంకు పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల సహకారానికి, మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాటకొండ విజయలక్ష్మి, మహమ్మద్ రఫీ, డీన్స్ మహమ్మద్ నూర్, అనిల్, సి బ్యాచ్ ఇంచార్జ్ వెంకటేష్, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

### నాయకత్వ లక్షణాలు

## కౌమార దశనుండే అలవర్చుకోవాలి

రామాపురం జూన్ 3 ప్రభాతవార్త




నాయకత్వ లక్షణాలను కౌమార దశ నుండే అలవర్చుకోవాలని లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి పద్మావతి పేర్కొన్నారు మండలంలోని నల్లగుట్టపల్లి కసిరెడ్డి గారి పల్లి సచివాలయంలో మంగళవారం కిషోర్ వికాసం కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడుతూ మనిషి జీవితంలో కౌమార దశ చాలా ముఖ్యమైనదని అన్నారు ఆ వయసులో ఎలాంటి అలవాట్లు నిర్ణయాలు తీసుకుంటారో జీవితంలో అలా సాగిపోతుందన్నారు అందుకే కౌమారదశలో మంచి నడవడికతో లక్ష్యాలను నిర్ణయించుకుని ముందుకు సాగాలన్నారు చదువుతోపాటుగా సమాజంలో ఎలా మెలగాలి కుటుంబాన్ని ముందు తీసుకోవాలంటే ఎలాంటి నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి నేడు పర్యావరణం ఎలా దెబ్బతిని పోతుంది పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలి అనే అంశాలను వివరించారు అంగన్వాడి కేంద్రాల వద్ద మొక్కలునాటి ఆ మొక్కలకు పిల్లల పేర్లు లేదా తల్లిదండ్రుల పేర్లు పెట్టి వాటికి నీరు పోసి బాగా రక్షణ కల్పించి చెట్లు అయ్యేలా పెంచాలన్నారు. శరీరానికి కావాల్సిన వ్యాయామలలో యోగ ఒకటని ప్రతి పిల్లవానికి యోగ చేసే విధానం నేర్పించాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు హుస్సేనమ్మ పద్మజారాణి సుజాత జి ఎం ఎస్ కె రజిని అంగన్వాడి టీచర్ వెంకట శివ జ్యోతి కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే చర్యలు తప్పవు

లక్కిరెడ్డిపల్లి; జూన్03, ప్రభాతవార్త



మండలంలో ఎక్కడగాని ప్రభుత్వ భూములు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుంటే కఠి నుంచి తప్పవని తాసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు మంగళవారం లక్కిరెడ్డిపల్లి పొలంలోని 705 సర్వే నెంబర్లు 2.2 ఎకరాల భూమిలో హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 705 సర్వేనెంబర్ లో 2.2 ఎకరాల భూమిని వ్యక్తికి డికేట్ భూమి ప్రభుత్వం ఇచ్చిందని అయితే ఈ భూమిని సాగు చేసుకోకుండా ఇప్పటికే ముగ్గురి వ్యక్తులకు విక్రయించారని ప్రభుత్వం ఇచ్చిన డీ కెట్ భూమిని ఎవరికి విక్రయించకూడదని చట్టప్రకారం డికెటు పట్టా భూమిని వీరు ఇతరులకు విక్రయించడంతో ప్రభుత్వము ఆ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ మదన్మోహన్ రెడ్డి, ఆర్ఐ రాజేష్, విఆర్ఓ కృష్ణయ్య, రెవెన్యూ సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

## మామిడిలో అధిక దిగుబడులకు మెళుకువలు



చిన్నమండెం జూన్ 3 ప్రబాతవార్త:

మామిడిలో అధిక దిగుబడులు పొందడానికి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి జిల్లా ఉద్యాన అధికారి రవిచంద్ర బాబు వివరించారు. మండలంలోని చిన్నమండెం, బోడిరెడ్డిగారిపల్లి రైతు సేవా కేంద్రాలలో మంగళవారం ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ జిల్లా అధికారి మాట్లాడుతూ మామిడిలో అధిక దిగుబడులకు మెళుకువలు, పండు ఈగ యాజమాన్య పద్ధతులు, ఎక్స్పోర్ట్ క్వాలిటీ మామిడి పండ్లసాగు కొమ్మలు కత్తిరించడం యలా చేయాలో వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి చంద్రా నాయక్వ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మండలంలో గ్రామాలను ఎన్నుకొని రైతులకు ఖరీఫ్ రాక మునుపే పంటలు రకాలు మేలైన యాజమాన్యం పద్ధతులను శాస్త్రవేత్తలు అందజేస్తారని తెలిపారు. ఉద్యాన అధికారి వనిత మాట్లాడుతూ మామిడికి ప్రత్యామ్నాయంగా వేరే పంటలు సాగు చేయాలని అలాగే తైవాన్ జామను సాగు చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధ్యాపకురాలు ముకుంద లక్ష్మి, ప్రకృతి వ్యవసాయ అధికారి చందురెడ్డి కేవీకే శాస్త్రవేత్తలు శిల్పకళ, ప్రశాంతి, డిఆర్ సి.వ్యవసాధికారి సుచిత్ర రైతు సేవాకేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### వెన్నుపోటు దినం కాదు..

## "గొడ్డలి పోటు దినం" అని పెట్టండి

వీరబల్లి, జూన్03, ప్రభాత వార్త:



వెన్నుపోటు దినం కాకుండా గొడ్డలి పోటు దినం అని పెట్టి ఉంటే బాగుండేదని టిడిపి వీరబల్లి మండల నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి వైసీపీ నాయకులకు సూటిగా ప్రశ్నించారు. వీరబల్లి మండల కేంద్రంలోని ఆయన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకుని వేలాది కోట్లు దోచుకుని అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసిపి ని స్థాపించిన ఘనత జగన్ కు దక్కిందన్నారు. శివకుమార్ స్థాపించిన వైసీపీ పార్టీని కబ్జా చేసి శివకుమార్ కు వెన్నుపోటు పొడిచాడన్నారు. ఎత్తుకొని పెంచిన బాబాయిని గొడ్డలివేటుతో నరికి చంపిన వారిని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గంటెసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడనీ ఆరోపించారు. ఐదేళ్ల పాలనలో 85 హామీలు ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారాధ్యంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం పై వైసీపీ నేతలు విషం చిమ్మడం తగదన్నారు. వైసీపీ నేతలు ఇలాంటి విషపూరితమైన కార్యక్రమాలు చేపట్టి గగ్గోలు పెట్టుకున్నా రాష్ట్ర ప్రజలు వైసిపి నేతలను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రానున్న రోజులలో కూడా కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీకి, కార్యకర్తలకు తీరని అన్యాయం..

కడప కార్పొరేషన్, జూన్ 3 ప్రభాతవార్త:



పార్టీ మారి టిడిపి పార్టీకి తీవ్ర అన్యాయం చేశారని, కార్యకర్తలను పట్టించుకోలేదని, ఇప్పుడు గుడికి సంబంధించిన భూమి అక్రమునకు ప్రయత్నిస్తున్నారని టిడిపి నాయకులు వరప్రసాద్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం కడపలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు వరప్రసాద్‌రెడ్డితో పాటు పోట్లదుర్తి గ్రామస్తులు మాట్లాడారు. పెద్దమ్మ తల్లి ఆలయానికి సంబంధించి భూమిని కబ్జా చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ఆలయ ప్రహరీ నిర్మాణానికి తన కోటా కింద నిధులు మంజూరు చేసి నేడు పనులు చేపట్టడంలో అంతర్యం అందరికీ తెలిసిందేనన్నారు. ప్రహరీ గోడను నిర్మాణానికి చర్యలు చేపట్టారన్నారు. ఆలయస్థల విషయంగా అధికారులకు దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆలయానికి సంబంధించిన మొత్తం స్థలంలో ఆక్రమణలను తొలగించిన తర్వాతే అభివృద్ధి పనులు ప్రారంభించాలని కోరుతున్నామన్నారు. దళిత బడుగు బలహీన వర్గాలకు ఇల్లు కట్టినప్పటికీ నేటికీ ఆ పట్టాలు ఇవ్వకపోవడం వెనుక వారి హస్తం ఉందన్నారు. గత ఎన్నికల తర్వాత పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కోట్లాది రూపాయల అక్రమ ఇసుకకు తెర తీశారన్నారు. వారి తీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి చెందిన లక్ష్మిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వీరారెడ్డి, రామానుజన్ రెడ్డి, సా రెడ్డి, ఓబుల్ రెడ్డి, శివ, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## వెన్నుపోటు పొడిచి మళ్లీ దానికి ర్యాలీలా :

వీరబల్లి, జూన్03, ప్రభాత వార్త:

మండలంలోని వైసీపీ నాయకులు వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ పై మండల టిడిపి అధ్యక్షుడు భానుగోపాల్ రాజు విమర్శించారు ఈ సందర్భంగా ఆయన మండలంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం టిడిపి కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో ఎంపీగా గెలిచి వేలాది కోట్లు అక్రమంగా సంపాదించి చివరికి ఆ పార్టీనే వెన్నుపోటు పొడిచి నా సంగతి ఎవరికీ తెలియదు అనుకున్నారా అని ప్రశ్నించారు. లక్కిరెడ్డిపల్లి వాసి శివకుమార్ స్థాపించిన వైసీపీ పార్టీని కబ్జా చేయడమే కాకుండా అతని ఇబ్బంది పెట్టి అతనికి వెన్నుపోటు పొడిచిన సంగతి తెలియదు అనుకున్నారా అని ప్రశ్నించారు. చిన్నప్పుడు ఎత్తుకొని పెంచిన బాబాయిని గొడ్డలివేటుతో నరికి చంపిన వారిని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడవడం భావ్యమా అన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గంటెసి కుటుంనానికి వెన్నుపోటు పొడిచాడనీ ఆరోపించారు. ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలకు ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారాధ్యంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు విషం చిమ్మడం తగదన్నారు. వైసీపీ నేతలు ఇలాంటి విషపూరితమైన కార్యక్రమాలు చేపట్టి గగ్గోలు పెట్టుకున్నా రాష్ట్ర ప్రజలు వైసిపి నేతలను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రానున్న రోజులలో కూడా కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందని భానుగోపాల్ రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి బిజెపి నాయకులు నరేంద్ర టిడిపి నాయకులు మల్లికార్జున యాదవ్ భాస్కర్ రాజు, చలపతి, ప్రసాద్ రాజు, నాగప్ప నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీల సంఖ్య పెంచకపోతే చర్యలు

తంబళ్లపల్లె జూన్ 3 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలంలో ఉపాధి హామీ కరువు పనుల కూలీల సంఖ్య పెంచకపోతే కఠినంగా వ్యవహరిస్తామని ఏపీడి నంద కుమార్ రెడ్డి క్షేత్ర సహాయకులను హెచ్చరించారు. మంగళవారం ఉపాధి కూలీలతో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ క్షేత్ర సహాయకులు గ్రామస్థాయిలో పర్యటన చెయ్యకపోవడంతోనే ఈ సమస్య ఏర్పడిందని నిర్లక్ష్యం వీడి కూలీల సంఖ్య పెంచడానికి కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో పర్యటించి కూలీలకు ఫారం పాండ్లు, కందకాలు, నీటి ప్రవాహ కాలువలు, చెరువుల ఆయకట్టులో కాలువలు పనులపై దృష్టి సారించాలని అదేవిధంగా పాడి రైతులకు గడ్డి పెంపకంపై అవగాహన పెంచాలన్నారు. అదేవిధంగా యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించారు. ఈ సమీక్షలో ఏపీఓ అంజనప్ప, జేఈ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్లు సుజాత, పుష్పకుమారి, బాలగంగాధర్, భూదేవి, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## భూ కబ్జాలపైన చర్యలు తీసుకోండి



పెనగలూరు జూన్ 3 ప్రభాతవార్త

మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమస్యలపై తాసిల్దార్ గారితో మాట్లాడి త్వరతగతిన పరిష్కరించవలసిందిగా కోరడమైనది మరియు వివిధ కార్యకర్తల సమస్యలపై ఎమ్మార్వోగా దృష్టి తీసుకెళ్లి పరిష్కరించవలసిందిగా ఎమ్మార్వోని కోరడమైనది మరియు ప్రభుత్వ భూములు చెరువులు కుంటలు కాలువలు ఆక్రమణ గురైనయని వాటిపై విచారణ జరివి పేదలకు న్యాయం చేయాల్సిందిగా కోరడమైనది దీనిపై ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యనమల భాస్కర్ రావు, టిడిపి నాయకులు ఏంజెర్ల నారాయణరెడ్డి, నాయుడురి రమణ, షేక్ షామీర్ భాష , నాగేశ్వర్ నాయుడు, కత్తి సుబ్బారాయుడు, కోలా మురళి, పెద్ద కిష్టయ్య, తాటిబోయిన ధనయ్య మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అసత్య ఆరోపణలు చేస్తే సహించం

### మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె, జూన్ 3 ప్రభాతవార్త :

మున్సిపాలిటిలోని 17వ వార్డు కౌన్సిలర్ ముభిషిరాపై అసత్య ఆరోపణలు చేస్తే సహించమంటూ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. మే 31న కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగిందని కౌన్సిల్ సమావేశానికి మైనార్టీ కౌన్సిలర్ ముబిషిరా హాజరు కావడం జరిగిందన్నారు. అయితే టిడిపికి చెందిన కొందరు కౌన్సిల్ సమావేశానికి ఆ కౌన్సిలర్‌కు బదులు నకిలీ కౌన్సిలర్ వచ్చారని ఆరోపణలు చేయడం తగదన్నారు. రాజకీయ కుటుంబ నేపధ్యం ఉన్న మొబిషరా ఇస్లామిక్ సాంప్రదాయ దుస్తుల్లో కౌన్సిల్‌కు హాజరైతే టిడిపి వారు లేనిపోని ఆరోపణలు చేయడం సమజసం కాదన్నారు. వైసిపి పైన కుట్ర చేసేందుకే ఇలాంటి ఆరోపణలు కూటమి నాయకులు చేస్తున్నారన్నారు. అనంతరం మైనార్టీ కౌన్సిలర్లు ఫర్జానారఫి, ముబీనా, ఎస్.ఎ.షబానా, వైస్ ఛైర్మెన్ నూర్‌అజాం, కౌన్సిలర్ ఖాజాలు మాట్లాడుతూ మైనార్టీకి చెందిన మహిళను అవమానించడానికే టిడిపి నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇలాంటి ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. రాష్ట్ర ఖనిజ సంపద మాజీ ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం మాట్లాడుతూ తాను 30ఏళ్ళుగా రాజకీయాల్లో ఉన్నానని కౌన్సిల్ మీట్ అప్పుడే ఒరిజనల్ కౌన్సిలరా, నకిలీనా అనే విషయం అప్పుడే తేల్చాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వైసిపి రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ ఎస్.ఎ.కరీముల్లా నాయకులు బాలగంగాధర్‌రెడ్డి, నరేంద్ర, సలీం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు ఆపాలి

### బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్

మదనపల్లె, జూన్ 3 ప్రభాతవార్త :



వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

నిబంధనలకు విరుద్ధంగా మదనపల్లె ఇండస్ట్రియల్ ఏస్టేట్‌లో చేపడుతున్న నిర్మాణాలను తక్షణం ఆపాలని బివైఎస్ రాష్ట్రఅధ్యక్షులు పునిత్ డిమాండ్ చేశారు. మంగళవారం అక్రమ నిర్మాణాలపై ఏపిఐఐసి జోనల్ మేనేజర్ మూర్తికి బహుజనయువసేన ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక అభివృద్ధికోసం 36ఎకరాల ఇండస్ట్రీయల్ ఏస్టేట్ ఏర్పడిందన్నారు. వ్యవసాయ సాగు పంటల వ్యవసాయేతర పరిశ్రమలకు ఇండస్ట్రీయల్ ఏస్టేట్ ఉపయోగపడుతుందని, పలువురికి ఉపాధి కల్పిస్తుందని అప్పట్లో పరిశ్రమలు ఏర్పాటు చేశారన్నారు. పరిశ్రమలు పెట్టేవారికి తక్కువ ధరలకు భూములు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే పరిశ్రమలకు బదులు సొంత బహుళ అంతస్థుల భవనాలు నిర్మించుకొంటూ నియమ నిబంధనలనుతుంగలో తొక్కారన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి కేటాయించిన భూముల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. బహుళ అంతస్థుల నిర్మాణాలకు ఏ విధమైన అనుమతులు లేకపోయినా పనులు చేపడుతున్నారన్నారు. ఏపిఐఐసి అధికారులు అక్రమ నిర్మాణాలపైచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు హరిక్రిష్ణ, శ్రీనివాసులు, నిజాం పాల్గొన్నారు.

## గజ్జలవారిపల్లెలో కిషోర్‌వికాసం

రామసముద్రం, జూన్ 3 ప్రభాతవార్త :

మదనపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మంగళవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గజ్జలవారిపల్లె, దిన్నమీద హరిజనవాడలో కిషోర్‌వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. సిడిపిఓ సుజాత, సూపర్‌వైజర్ చంద్రకాంతమ్ములు మాట్లాడుతూ గతనెల 2నుంచి ఈనెల 10వరకు కిషోర్ వికాసం కార్యక్రమాన్ని ప్రతి సచివాలయం పరిధిలో నిర్వహిస్తామన్నారు. కిషోర్ బాలికలపై క్లుప్తంగా వివరించారు. 11ఏళ్ళ నుంచి 18ఏళ్ళ వయస్సు కలిగిన అమ్మాయిలను కిషోర్ బాలికలు అంటారని తెలిపారు. కిషోర్ బాలికల్లో ఛైల్డ్ రైట్స్ గురించి ఎలాంటిజాగ్రత్తలు తీసుకోవాలి తీసుకోవాల్సిన కిషోర్ బాలికల్లో సాధికారత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓతో పాటు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శాంతమ్మ, చంద్రకాంతమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## వెన్నుపోటు దినం ఆందోళనకు తరలిరండి



తంబళ్లపల్లె జూన్ 3 ప్రభాతవార్త ః

బుధవారం తంబళ్లపల్లె నియోజకవర్గం మొలకలచెరువులో జరిగే వెన్నుపోటు దినం ఆందోళన కార్యక్రమానికి మండలంలోని వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని మండల వైకాపా కన్వీనర్ చౌడేశ్వర పిలుపునిచ్చారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, వాగ్దానాలను తుంగలో తొక్కిందని ఏడాది పూర్తవుతున్నా ఇప్పటికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు కాలేదని ఎద్దేవా చేశారు. కూటమి వైఫల్యం పై ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మొలకలచెరువులో జరిగే ఆందోళన కార్యక్రమానికి స్వచ్ఛందంగా వైకాపా శ్రేణులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుణాల పంపిణీకి పూర్తి సహకారం

తంబళ్లపల్లె జూన్ 3 ప్రభాతవార్త ః



మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలోని మహిళా సంఘాలకు రుణాల పంపిణీకి పూర్తి సహకారం అందిస్తామని నూతన ఇండియన్ బ్యాంక్ మేనేజర్ జి. ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం ఐకెపి కార్యాలయంలో ఏపీఎం గంగాధర్ , సీసీలు, నూతన మేనేజర్ జి. ప్రవీణ్ కుమార్‌కు శుభాకాంక్షలు అందజేసి స్వాగతించారు. ఈసమీక్షలో మేనేజర్ మహిళా సంఘాల సభ్యులు ఐకమత్యంతో బ్యాంకుల ద్వారా పొందిన రుణాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. మహిళా సంఘాలకు పాడి పరిశ్రమ, చిన్న వ్యాపారాలు, వారు కోరిన వ్యాపార నిమిత్తం రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ఏపీఎం గంగాధర్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు రుణాల పంపిణీలో ఇండియన్ బ్యాంక్ సహకారం మరువలేమన్నారు. భవిష్యత్తులో బ్యాంకు రుణాల చెల్లింపులో మహిళా సంఘాలు ముందు ఉంటాయని సూచించారు. ఈ సమీక్షలో సీసీలు రమణ, ఆదిలక్ష్మి, కత్తి నరసింహులు, టిడిపి నాయకుడు నాగరాజు నాయక్‌లు పాల్గొన్నారు.

## అవకాశంను సద్వినియోగం చేసుకోవాలి..

తొండూరు, జూన్ 3 (ప్రభాతవార్త):

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు (65 ఏళ్లు పైబడిన వారు), దివ్యాంగులకు ఇంటివద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేయాలని నిర్ణయించిందిని తహసీల్దార్ బి. రామచంద్రుడు ఓ ప్రకటనలో తెలిపినారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ సేవలు ప్రతి నెల 5వ తేదీలోపు అందించాల్సిందిగా రేషన్ డీలర్లకు ఆదేశాలు జారీ చేశారు. సరిగా అమలవడం చేయకపోతే డీలర్ ఐడిని రద్దు చేస్తామని వివరించారు. వృద్ధులు ఆరోగ్యం, సౌకర్యానికి దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని అయన పేర్కొన్నారు.

## ప్రజా దర్బార్‌లో శాసనసభ్యులు నల్లారి



ప్రజా దర్బార్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

పీలేరు జూన్ 3 ప్రభాతవార్త :

కలికిరి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నగిరిపల్లి లోని తమ నివాసంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు తమ సమస్యలు చెప్పుకుని అర్జీలు అందించారు. గతంలో భూ వివాదాలు, కారణంగా వివిధ సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి వారి వారి సమస్యలు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఆయన కొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కరించాలని కోరుతూ అధికారులను చరవాణిలో సూచించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తుందని, ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకు రావాలని అన్ని సమస్యలు పరిష్కరించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## ఆపదలో ఉన్న వారికి ఆదుకోవడమే లక్ష్యం



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

పీలేరు జూన్ 3 ప్రభాతవార్త

నియోజకవర్గంలో కలికిరి రోడ్డు ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు, బంధువుల ప్రాణం నష్టం ప్రకృతి వైపరిత్యాలు వాటి వల్ల ప్రభావితమైన బాధిత కుటుంబాలకు సహాయం చేయడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగ పడుతుందని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపద సమయంలో అత్యవసరంగా అప్పులు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రాణాంతక వ్యాధులు దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న మధ్య తరగతి, పేద కుటుంబాలకు సహాయాన్ని అందించి ఆదుకుంటుందని వైద్య చికిత్స కోసం కొంతమేరకు ఆర్థిక సాయం అందిస్తుందని సూచించారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదని ఆశయంతో తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలల్లో లక్షల ఖర్చు చేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఇబ్బందుల్లో ఉన్న ప్రజల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయ సహకారాలు అందించడానికి తను అందరికి అందుబాటులో ఉంటానన్నారు. పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 28 మందికి గాను 30 లక్షల 80వేల 5 వందల అరవై ఏడు రూపాయలు చెక్కుల రూపంలో లబ్ధిదారుల బంధువులకు అందజేశారు.

## వైసీపీని ప్రజలు నమ్మరు..

పెండ్లిమర్రి, జూన్ 3, ప్రభాతవార్త:

వైసీపీ నాయకులు వెన్నుపోటు దినం పెట్టారని అది వెన్నుపోటు దినం కాదు వైసీపీ నాయకులను ఇళ్లకు పంపిన దినంగా పేరు పెట్టుకొని జరుపుకోవాలని ప్రజలు మిమ్మల్ని చీకొట్టి ఇళ్లకు పంపినా మీకు సిగ్గు లేకుండా ఏదో ఒక కార్యక్రమం నిర్వహించడం శోచనీయమని తెదేపా మండల అధ్యక్షులు సంగటి గంగిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెన్నుపోటు దినం అని ప్రజల వద్దకు వెళ్లి ఎన్ని చెప్పినా ప్రజలు మిమ్మల్ని నమ్మరని చంద్రబాబు చెప్పిన హామీలను వంద శాతం తప్పకుండా నెరవేరుస్తారన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి అనుభవం ఉన్న నాయకుడు ఇంకెవరూ రాలేరని కావునా విమర్శలు మాని ప్రశాంతంగా ఇళ్లలో కూర్చుంటూ బాగుంటుందని ఆయన హితవు పలికారు.

## ఏ.ఐ.ఎస్.బి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ఎడ్యుకేషన్ జూన్ 3 ప్రభాతవార్త:

జూన్ 28 న కడప నగరంలో నిర్వహించనున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నా విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని వారు అన్నారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు బకాయలు చెల్లించకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. విద్యార్థులకు సంవత్సరం పూర్తి అయినప్పటికీ తల్లికి వందనం ఇప్పటికీ విడుదల చేయలేదని వారు అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించి విద్యార్థులను పోరాటాలకు సన్నద్ధం చేసేందుకు ఈనెల 28న కడప నగరంలో నిర్వహించనున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) జిల్లా మహాసభ ను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి జిల్లా నాయకులు అఖిల్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య థీమ్ పార్క్‌లో 7న యోగాంధ్ర

## 32 వేల సంకీర్తనలు... 32 వేల మందితో యోగాసనాలు...
## అన్నమయ్య 617 జయంతి వేడుకలకు ఇదే నివాళి
## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వెల్లడి

**రాజంపేట అర్బన్, జూన్ 3 ప్రభాతవార్త**



అన్నమయ్య 617వ జయంతి పురస్కరించుకొని 617 మందితో 108 అడుగుల విగ్రహం వద్ద యోగాసనాలు ఎస్సీ యోగంద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వెల్లడించారు. పద కవితా పితామహుడు తలపక అన్నమాచార్యులు 32 వేల సంకీర్తనలకు నివాళిగా జిల్లా వ్యాప్తంగా 32 వేల మందితో యోగాసనాలు వేసే కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ పిలుపునిచ్చారు. తొలి తెలుగు ప్రముఖ వాగ్గేయకారుడు.. పదకవితా పితామహుడు.. తిరుమలేశుని పై 32వేల సంకీర్తనలు రచించి జగత్ ద్విఖ్యాతి పొందిన సంకీర్తనాచార్యుడు.. శ్రీ అన్నమయ్య నడయాడిన నేలలో... ఆయన పేరుతో అన్నమయ్య జిల్లా ఏర్పడింది. ఈ ఏడాది మే 9న 617 వసంతాలు పూర్తి చేసుకున్న శ్రీ అన్నమాచార్యుల జయంతిని పురస్కరించుకొని ఆయనను స్మరిస్తూ.. తాళ్లపాకలోని 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద జూన్ 7న శనివారం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు 617 మందితో యోగాసనాలు వేయనున్నట్లు తెలిపారు. అలాగే తిరుమలేశుని పై 32వేల సంకీర్తనలు రచించి అంకితమిచ్చిన సంకీర్తనాచార్యుడు శ్రీ అన్నమయ్య కు ఘన నివాళిగా ఆనాడు జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో 32 వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.

# ఆశ సమావేశము



**బద్వేల్ జూన్ 3 ప్రభాతవార్త**

మంగళవారం తొట్టిగరిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు డాక్టర్ జై వినయ్‌కుమార్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఆశా సమావేశము జరగడమైనది. ఈ సమావేశమునకు ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సూపర్వైజర్స్ బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ మొదలగు వారు పాల్గొనడం అయినది. ఈ సమావేశంలో ఆశ యొక్క ప్రాముఖ్యత, మాతృ శిశు సంరక్షణ సీజనల్ వ్యాధులపైన అ సంక్రమణ వ్యాధుల పైన ఆల్ జాతీయ కార్యక్రమంపైన రివ్యూ చేసి అర్హులైన దంపతులు, గర్భిణీలను చిన్నపిల్లలకు రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యతను గురించి తెలియజేయడమైనది, ప్రతి గర్భిణీ రీప్రొడక్ట్ అండ్ చైల్డ్ హెల్త్ రిజిస్టర్ నందు ఆన్లైన్ చేసి వారికి కావలసిన సర్వీసెస్ అందజేసి ఆన్లైన్ నందు అప్డేట్ చేయవలసిన ఆవశ్యకత ఎంతమైనదని పేర్కొన్నారు, ఈ సమావేశంలో బద్వేల్ సబ్ యూట్ ఆఫీసర్ టీ.నర్సింహారెడ్డి మాట్లాడుతూ జూన్ ఒకటో తారీకు నుంచి 30వ తారీఖు వరకు మలేరియా మాసోత్సము జరుపబడును కావున ప్రతి ఆశా కార్యకర్తల ఆరోగ్య సిబ్బంది మీకు కేటాయించిన గ్రామంలో పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి లార్వా నిలువమైనటువంటి మురికిగుంటలను ఇంట్లో ఉన్నటువంటి పాత టైర్లను కొబ్బరి బోండాలను మరియు తొట్లను గమనించి ప్రతి వారము ఫ్రైడే డ్రైడేగా నిర్వహించి లార్వా నిలువైనటువంటి గుంటలను గుర్తించి వెక్టర్ హైజిన్ నందు నమోదు చేసి దోమల ద్వారా వచ్చు అంటువ్యాధులైనటువంటి మలేరియా డెంగు చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధి నివారణ చేయడానికి తోడ్పడుతారని పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంకయ్య మాట్లాడుతూ అన్ని జాతీయ కార్యక్రమాలపైను మాత్ర శిశు సంరక్షణ కార్యక్రమం పైన వ్యాధి నిరోధక టీకాల పైన ప్రజలకు ఏఎన్ఎంసు ఆశా కార్యకర్తలు సిహెచ్ఓల ద్వారా అవగాహన కల్పించి ఆరోగ్య కార్యక్రమంలో ప్రజలను చైతన్య పరుస్తారని పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె వినయ్ కుమార్ సబ్మిట్ ఆఫీసర్ టీ నర్సింహారెడ్డి హెల్త్ డిక్టేటర్ బి వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ కె వెంకటమ్మ హెల్త్ అసిస్టెంట్ వి జనార్దన్ రావు, ఏఎన్ఎం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

# త్వరలో సంపర్క్‌క్రాంతి రైలు నిలుపుదల

## దక్షిణ మధ్య రైల్వే సిపిఆర్ఓ తో సాయి లోకేష్ భేటీ

**రాజంపేట అర్బన్, జూన్ 3 ప్రభాతవార్త**



దేశ రాజధాని న్యూఢిల్లీకి వెళ్లే సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలు త్వరలో రాజంపేటలో నిలుపుదల చేసేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు హామీ ఇచ్చారు. రైలు స్టాపింగ్ కు సంబంధించి ఇప్పటికే అధికారిక ఉత్తర్వులు అందినా కొన్ని సాంకేతిక కారణాలతో అమలు కాలేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ తెలిపారు. ఈ సమస్యపై ఈ రోజు మంగళవారం సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో సిపిఆర్ఓ ఎ.శ్రీధర్‌ని సాయి లోకేష్ కలిసి వినతి పత్రం అందజేశారు. సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రాజంపేట నిలుపుదల మూడు నెలలు పైగా అమలు కాకపోవడంతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని వారి దృష్టికి తీసుకొచ్చారు. అందుకు సానుకూలంగా స్పందించి ఈనెల 15 లోగా సంపత్ క్రాంతి రైలు నిలుపుదల అమలు చేస్తామని హామీ ఇచ్చారని సాయి లోకేష్ తెలిపారు.

# వైభవంగా కోర్టులో గంగమ్మ జాతర

**మదనపల్లె, జూన్ 3 ప్రభాతవార్త :**



కోర్టులో గంగమ్మ జాతర మంగళవారం రాత్రి వైభవంగా జరిగింది. బికెపల్లి భక్తాదులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. మంగళవారం రాత్రి అమ్మవారిని ప్రతిష్టింప చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రభాకర్‌నాయుడు, మహేష్, వేణుగోపాల్‌నాయుడు, రంగస్వామినాయుడు, కరుణాకర్‌నాయుడు, చిన్నరెడ్డప్పల ఆధ్వర్యంలో గంగమ్మ జాతర అత్యంత వైభవంగా జరిగింది. రాత్రి కీలుగుర్రాలు, మేళతాళాలు, పిళ్ళనగ్రోవి బృందాలతో అమ్మవారిని ఘనంగా ఊరేగింపుచేశారు. పట్టణంలోని ప్రధాన వీదులన్నీ విద్యుత్ దీపాలతో అలంకరణచేశారు. వేలాదిమంది మహిళలు దీలు బోణాలు పట్టి అమ్మవారికి మొక్కులు తీర్చుకొన్నారు. రెండు రోజులు పాటు జరిగే కోర్టులో గంగమ్మ జాతర పట్టణమంతా భక్తులతో కిటకిటలాడింది. గతంలో ఎన్నడూ లేని విధంగా గంగమ్మ ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరణ చేయడంతో పాటు ఎన్‌టిఆర్ సర్కిల్, బెంగుళూరు రోడ్డు, అవెన్యూరోడ్డు, సొసైటి కాలనీ రోడ్లు అన్ని విద్యుత్ దీపాలతో అలరింప చేశారు. బుధవారం పగలు తిరుణాల జరగనున్నది. భక్తులకు అలయం వద్ద ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు పలు సౌకర్యాలు కల్పించారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి



యోగాను నిర్వహిస్తున్న దృశ్యం

**మదనపల్లె, జూన్ 3 ప్రభాతవార్త :**

యోగాతో ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. మంగళవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో విజయం సాధించాలంటే మానసిక స్థైర్యంచాలా అవసరమని అన్నారు. యోగా సాధన ద్వారా మానసిక స్థైర్యం పొందవచ్చునన్నారు. విద్యార్థులు ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగాను నిత్య జీవితంలో ఓ భాగంగా చూడాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ట్రైనర్ చంద్రశేఖర్ విద్యార్థులకు, అధ్యాపకులకు యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి అరుణ్‌కుమార్‌రెడ్డి, కళాశాల డీన్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగా చేద్దాం.. ఆరోగ్యంగా ఉందాం..



**గాలివీడు, జూన్ 1(ప్రభాతవార్త):**

యోగాంధ్రప్రదేశ్‌లో భాగంగా ప్రజలను యోగా వైపు నడిపించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇంటింటికీ ఉద్యోగులను పంపించి యోగా చేద్దాం.. ఆరోగ్యంగా ఉందాం అంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. యోగా సాధనపై ఆసక్తి ఉన్న వారి వివరాలను రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు శిక్షకులతో వారికి యోగాసనాలు, ధ్యానం నేర్పిస్తున్నారు. మండల వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చురుకుగా సాగుతోంది. పేర్లు నమోదు చేసుకున్న వారిలో యువత, మహిళలు, చిన్నారులు, పెద్దలు స్థానికంగా ఏర్పాటు చేసిన శిబిరాల్లో ఆసనాలు నేర్చుకుంటున్నారు. ఇందులో భాగంగా మంగళవారం గోరాన్‌చెరువు గ్రామ సచివాలయం వద్ద జరిగిన యోగాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో యోగాతోనే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీఓ జవహర్‌బాబు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఉదయం 7 నుంచి 8.15 గంటల వరకు యోగాసనాలు చేశారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ జిల్లా స్థాయి యోగా గురువులు మండల స్థాయిలో శిక్షణ ఇస్తున్నారన్నారు. మండల స్థాయిలో శిక్షణ తీసుకున్న వారు గ్రామ స్థాయిలో నేర్పడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో సచివాలయ సిబ్బందితో పాటు స్థానిక యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన హై వోల్టేజ్ ట్రాన్స్ ఫార్మర్ ను తొలగించాలి..

**కడప కార్పొరేషన్ జూన్ 3 ప్రభాతవార్త:**



కడప అలంఖాన్ పల్లిలో మా ఇంటికి ఎడమ పక్కనున్న రెండు హై వోల్టేజ్ ట్రాన్స్ ఫార్మర్స్, ఇంటికి పైభాగంలో ఉన్న 11 కె వి వైర్స్ ప్రమాదకరంగా మారాయని, వాటిని తొలగించాలని నంద్యాల అశోక వర్ధన రెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం కూడా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తాత నంద్యాల లక్ష్మి నారాయణ రెడ్డి ప్రజా అవసరాల కోసం ఒక ట్రాన్స్ ఫార్మర్ కోసం స్థలం ఇచ్చారని గుర్తు చేశారు. కమ్మీలపైన ట్రాన్స్ ఫార్మర్ ఉండేది. గతంలో ట్రాన్స్ ఫార్మర్ పేలడంతో లైన్ మాన్ కు తీవ్ర గాయాల ఆయాయని, వైర్లు మా ఇంటి పై పడ్డాయని, ట్రాన్స్ ఫార్మర్ నుంచి ఆయిల్ పడి పెరట్లోని చెట్లని కాలిపోయాయని తెలిపారు. ఊరు విస్తరించడంతో విద్యుత్ అవసరాలు పెరగడంతో మరో రెండు ట్రాన్స్ ఫార్మర్ లను ఏర్పాటు చేశారని చెప్పారు. వేసవి కాలంలో లోడ్ పెరుగుతుంది. వర్షాకాలంలో విద్యుత్ తీగల నుంచి వచ్చే మెరుపులకు వైర్లు తెగి మా ఇంటిపై పడుతున్నాయని చెప్పారు. ఎన్ని కారణంగా మా ఇంటికి మేడపై వెళ్లడానికి ఇబ్బందులు ఏర్పడడంతో, ఉన్న మెట్లు తొలగించి, స్థలాన్ని వదిలి రూ.2 లక్షలు విచ్చించి మళ్లీ మెట్లు నిర్మించామని తెలిపారు. గత ఫిబ్రవరిలో మళ్లీ హై వోల్టేజ్ ట్రాన్స్ ఫార్మర్ అమర్చడంతో ఎప్పుడు పేలుతుందో భయపడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. పెద్దలు పిల్లలు మహిళలు భయపడి పోతున్నారని, జనవివాసాల మధ్య నుంచి హై వోల్టేజ్ ట్రాన్స్ ఫార్మర్ తొలగించాలని కోరారు.

# అన్నమాచార్యలో ఘనంగా "అచీవర్స్ డే - 2025"

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో"అచీవర్స్ డే - 2025" మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూ అనంతపురం నుండి ప్రొఫెసర్ ఆర్. కిరణ్మయి, డైరెక్టర్ - ఇండస్ట్రియల్ రిలేషన్స్ అండ్ ప్లేస్‌మెంట్స్ విచ్చేశారు. వేదికపై విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డా. ఈ. సాయి బాబా రెడ్డి, చాన్సలర్ డా. సి. గంగిరెడ్డి, రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికార్జునరావు, ఫార్మసీ ప్రిన్సిపాల్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్, ఎఐటిఎస్ ప్రిన్సిపాల్, ప్లేస్‌మెంట్ హెడ్ సునీల్ అల్లువాడ, ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఓ. హేమకేశవులు, అన్ని విభాగాల డీన్‌లు, శాఖాధ్యక్షులు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్లేస్‌మెంట్ అధికారి సునీల్ అల్లువాడ మాట్లాడుతూ, ఎన్నో కంపెనీల్లో విద్యార్థులు ఎంపిక అవ్వడమే కాకుండా, ఇంటర్న్‌షిప్‌లలో కూడా పాల్గొన్నారు," అన్నారు. డా. ఎస్.ఎం.వి. నారాయణ మాట్లాడుతూ,"ఈ సంవత్సరం మొదటిసారిగా ఎఐటిఎస్ కళాశాలలో అచీవర్స్ డే నిర్వహించడం గర్వకారణం. డా. ఈ. సాయి బాబా రెడ్డి మాట్లాడుతూ,"ఈ రోజు విద్యార్థులను అచీవర్స్‌గా తీర్చిదిద్దిన అధ్యాపకులకు మనఃపూర్వక ధన్యవాదాలు. క్యాంపస్‌కు కంపెనీలను తీసుకువచ్చిన ప్లేస్‌మెంట్ టీమ్‌కు అభినందనలు. మా విశ్వవిద్యాలయ ఖ్యాతి, విద్యార్థుల ప్రతిభపైనే ఆధారపడి ఉంటుంది," అన్నారు. చాన్సలర్ డా. సి. గంగిరెడ్డి మాట్లాడుతూ,"విద్యార్థులు ఉద్యోగాల్లో ఆగిపోకండి, ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగండి. విజయం సాధించాలంటే నిరంతరంగా కృషి చేయాలి. ప్రొఫెసర్ ఆర్. కిరణ్మయి, డైరెక్టర్ - ఇండస్ట్రియల్ రిలేషన్స్ అండ్ ప్లేస్‌మెంట్స్ మాట్లాడుతూ,"విజయం సాధించడంలో విద్యార్థుల కష్టమే కాక, తల్లిదండ్రులు, అధ్యాపకుల పాత్ర ముఖ్యమైనది. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికార్జునరావు, ప్లేస్‌మెంట్ మేనేజర్ శ్రీ ఏ. సునీల్, ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీ ఓ. హేమకేశవులు, అన్ని విభాగాల డీన్‌లు, హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.




# కక్షిదారులతో చేతులు కలిపి భూకబ్జాలకు పాల్పడుతున్న న్యాయవాదులపై చర్యలు

## (మద్రాసు హైకోర్టు ఆగ్రహం)

**బద్వేలు లీగల్, జూన్ 03 ప్రభాతవార్త :**

కక్షిదారులతో చేతులు కలిపి భూకబ్జాలకు పాల్పడుతున్న న్యాయవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని మద్రాసు హైకోర్టు పోలీసులను కోరడమేగాక తమిళనాడు, పుదుచ్చేరి బార్ కౌన్సిల్ పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కూడా జస్టిస్ సుందర్ మోహన్ ఆదేశించడం జరిగినది. భూకబ్జా కేసుల్లో న్యాయవాదుల ప్రమేయంపై విచారణ జరిపించాలని బార్ కౌన్సిల్‌కు కోర్టు సూచిస్తూ సంబంధిత పక్షాలపైనే కాకుండా భవిష్యత్తులో ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే లాయర్లపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు తగిన ఆదేశాలను జారీ చేయాలని చెన్నైలోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి)ని కోర్టు ఆదేశించింది. తమిళనాడు బార్ కౌన్సిల్ మరియు న్యాయవాదుల సంఘాలు ఇలాంటి చర్యలపై ఉక్కుపాదం మోపడంలో పోలీసు అధికారులకు సహకరిస్తాయని కూడా కోర్టు తెలియజేసింది. బిఎన్ఎస్ సెక్షన్-329(3), 329(4), 115(2), 324(4), 324(5), 324(6), 351(3), 61(2) ఆఫ్ బిఎన్ఎస్-2023 మరియు పబ్లిక్ ఆస్తుల విధ్వంస నిరోధక చట్టం సెక్షన్-3(1) క్రింద అభియోగాలు మోపబడిన వ్యక్తులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటీషన్లను కోర్టు విచారించింది. పిటీషనర్లపై కేసు ఏమిటంటే వారు కొంత మంది న్యాయవాదులతో కలిసి పిర్యాదుదారు యొక్క స్థలంలోకి ప్రవేశించి జిల్లా మున్సిఫ్ కోర్టు జారీ చేసిన ఇంజక్షన్ ఆర్డర్ తమ వద్ద ఉందని పేర్కొంటూ వారిని ఖాళీ చేయడానికి ప్రయత్నించడం జరిగింది. పిటీషనర్లు సాక్ష్యాత్తు పిర్యాదుదారుడి ఉద్యోగులను కొట్టారని, అఘాయిత్యానికి పాల్పడ్డారని, సిసి కెమెరాలు మెమొరీ కార్డుతో సహా ఆస్తులను ధ్వంసం చేశారని ఆరోపిస్తూ ముందస్తు బెయిల్ కోసం ధరఖాస్తు చేసుకున్న పిటీషనర్లు ఆస్తి అసలు తమదేనని వాదించారు. విచారణ సమయంలో ఆర్డర్‌లోని విషయాలను వివరించడానికి మాత్రమే న్యాయవాదులు హాజరయ్యారని బలవంతంగా ఆ స్థలంలోకి ప్రవేశించారనే ఆరోపణలు అవాస్తవమని కూడా పేర్కొన్నారు. పిటీషనర్లకు ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ స్థలాన్ని అక్రమ పద్ధతిలో స్వాధీనం చేసుకునేందుకు న్యాయవాదులను వినియోగించడాన్ని ఖండించాలని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. అనేక మంది న్యాయవాదులకు వాట్సప్ గ్రూపులు ఉన్నాయని న్యాయవాదులు ఇలాంటి కార్యకలాపాలలో పాల్గొనాలని, ఆస్తి వివాదాలు, డబ్బు తగాదాలలో వారు జోక్యం చేసుకోవాలని ఆ గ్రూపుల్లో పిలుపునిస్తున్నారని కోర్టుకు తెలియజేశారు. ఇలాంటి నేరాలకు పాల్పడేందుకు న్యాయవాద వృత్తిని లైసెన్స్‌గా ఉపయోగించుకుంటున్నారని, కఠినంగా వ్యవహరించకుంటే ఇదిలాగే కొనసాగుతుందని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు సూచించారు. ఈ మొత్తం వ్యవహారంపై కోర్టు తీవ్రంగా స్పందిస్తూ ప్రస్తుత కేసులో న్యాయవాదులు కక్షిదారులకు కిరాయి రౌడీలుగా వ్యవహరించారని, తాము ఉన్నతమైన వృత్తికి చెందినవారమన్న సంగతి కూడా మరిచిపోయారని కోర్టు మండిపడుతూనే న్యాయవాదులు ఈ విధంగా ప్రవర్తించడం కోర్టులకు కొత్తేమీ కానప్పటికీ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలను అనుసరించి న్యాయవాదులు గౌరవప్రదంగా ప్రవర్తించాలని కూడా కోర్టు సూచించింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా జూనియర్ లాయర్లు తరచుగా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొన్న న్యాయ స్థానం వాట్సప్ గ్రూప్‌ల నిర్వాహకులు వాట్సప్ గ్రూప్‌లలోని జూనియర్ లాయర్లు నెలకు ఒకసారి తమిళనాడు బార్ కౌన్సిల్ క్రమశిక్షణా కమిటీ ముందు హాజరై తమ వృత్తి పరమైన కార్యకలాపాలపై నెలవారీ నివేదికను దాఖలు చేయాలని పేర్కొనింది. న్యాయవాదులు సీనియర్ల దగ్గర చేరాలనుకుంటే వారికి సహాయం చేయాలని న్యాయ స్థానం బార్ కౌన్సిల్‌ను ఆదేశించడమేగాక యువ న్యాయవాదులకు తమ కార్యాలయంలో చోటు కల్పించి తగిన శిక్షణ కూడా ఇవ్వాలని సీనియర్ న్యాయవాదులను కోరింది. "దారి చూపేవారు లేక ఆర్థిక అవసరాల కోసం జూనియర్ లాయర్లు అటువంటి కార్యకలాపాలలో పాల్గొంటే తమ వృత్తిపై దాని ప్రభావం పడుతుందని ఉన్నతమైన వృత్తికి చెడ్డపేరు తేకూడదనే ఉద్దేశ్యంతో పై తెల్పిన ఆదేశాలు జారీ చేయబడ్డాయని కోర్టు పేర్కొనింది. ప్రస్తుత కేసులో కస్టడీ, విచారణ అవసరం లేదని పేర్కొంటూ కోర్టు పార్టీలకు ముందస్తు బెయిల్ మంజూరు చేసి తమిళనాడు హైకోర్టులోని స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ 3 లక్షల రూపాయలు చొప్పున చెల్లించాలని ఆదేశిస్తూనే ఇరుపక్షాలు 10 లక్షల రూపాయలు మొత్తాన్ని ఈ కేసు నిమిత్తం డిపాజిట్ చేయాలని కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ తీర్పును వెలువరించింది. (జె.విజయకుమార్ ఎదిరి స్టేట్ ఆఫ్ చెన్నై, కేసు నెం.సిఆర్ఎల్ఓపి నెం.8329 అండ్ 7856/2025)

# గ్రామాల్లో ఆశావర్కర్ల సేవలు కీలకం..

## మండల వైద్య అధికారిణి డాక్టర్ అయేషా సుల్తానా

**ఖాజీపేట, జూన్ 03, ప్రభాతవార్త:**

ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నాడు డాక్టర్ ఎస్. ముబీన్, మరియు డాక్టర్ ఎస్.అయేషా సుల్తానా మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లతో సమావేశము నిర్వహించారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆరోగ్య విస్తరణ అధికారి, సూపర్ వైజర్స్ పాల్గొన్న ఈ సమావేశంలో అధికారులు పలు సూచనలు చేశారు. సమావేశంలో డాక్టర్ ముబీన్ మాట్లాడుతూ ప్రతినెల మొదటి మంగళవారం నందు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశ వర్కర్లతో జరుగుతున్న సమావేశంలో ఆశ వర్కర్ల యొక్క ప్రాముఖ్యతనీ వివరిస్తూ మాతృ శిశు సంరక్షణ సీజనల్ వ్యాధుల పైన అసంక్రమణ మరియు సంక్రమణ వ్యాధుల పైన ఆల్ జాతీయ కార్యక్రమం పైన రివ్యూ చేసి అర్హులైన దంపతులు మరియు గర్భిణీ స్త్రీలను చిన్నపిల్లలకు రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యతను గురించి తెలియచేశారు. ప్రతి గర్భిణీ స్త్రీలను రీప్రొడక్ట్ అండ్ చైల్డ్ హెల్త్ రిజిస్టర్ నందు ఆన్లైన్ చేసి వారికి కావలసిన సర్వీసెస్ అందజేసి ఆన్లైన్ నందు అప్డేట్ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. సమావేశంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి.నాగభూషణం మాట్లాడుతూ జూన్ ఒకటో తారీకు నుంచి 30వ తారీఖు వరకు మలేరియా మాసోత్సము జరుపబడును కావున ప్రతి ఆశా కార్యకర్తల ఆరోగ్య సిబ్బంది మీకు కేటాయించిన గ్రామంలో పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి లార్వా నిలువమైనటువంటి మురికిగుంటలను ఇంట్లో ఉన్నటువంటి పాత టైర్లను కొబ్బరి బోండాలను మరియు తొట్లను గమనించి ప్రతి వారము ఫ్రైడే డ్రైడే గా నిర్వహించి లార్వా నిలువైనటువంటి గుంటలను గుర్తించి వెక్టర్ హైజిన్ నందు నమోదు చేసి దోమల ద్వారా వచ్చు అంటువ్యాధులైనటువంటి మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధి నివారణ చేయడానికి తోడ్పడుతారని పేర్కొన్నారు. ఆశ నోడల్ ఆఫీసర్ ఈ.అరుణ కుమారి మాట్లాడుతూ అన్ని జాతీయ కార్యక్రమాలపైన మాత్ర శిశు సంరక్షణ కార్యక్రమం పైన వ్యాధి నిరోధక టీకాల పైన ప్రజలకు ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, సిహెచ్ఓల ద్వారా అవగాహన కల్పించి ఆరోగ్య కార్యక్రమంలో ప్రజలను చైతన్య పరుస్తారని పేర్కొన్నారు. సమావేశంలో డాక్టర్ అయేషా సుల్తానా డాక్టర్ ముబీన్, ఆరోగ్య విస్తరణ అధికారి బి.నాగభూషణం, ఆశ నోడల్ ఆఫీసర్ అరుణకుమారి హెల్త్ సూపర్వైజర్ ఏ.శోభన్ బాబు, కృష్ణ ప్రియ, హెల్త్ అసిస్టెంట్, సుబ్బారాయుడు ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# కలికిరి ఆసుపత్రిని తనిఖీ



**కలికిరి, జూన్ 3, ప్రభాతవార్త:**

కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రం (డీసీహెచ్ఎస్) బృందం మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డా.వైద్య సేవల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) ఆంజనేయులు సీహెచ్‌సీ కలికిరిని సందర్శించి ఓపీ, ఐపీ, డెలివరీలు, ఈహెచ్ఆర్, ఎన్‌టీఆర్ వైద్యసేవ, ఏబీహెచ్‌ఏ, ఎఫ్ఆర్ఎస్, ల్యాబ్, ఫార్మసీ, లేబర్ రూం, ఆపరేషన్ థియేటర్, డైట్ రికార్డులను తనిఖీ చేశారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు(ఈహెచ్ఆర్), ఎన్టీఆర్ వైద్యసేవను మెరుగుపరచమని ఆదేశించారు. అలాగే కొత్త భవనాన్ని ఆయన పరిశీలించారు. కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా ఆసుపత్రిలో 5 బెడ్స్ ప్రత్యేకంగా కరోనా రోగుల కోసం కేటాయించామని ఆసుపత్రి వైద్యాధికారి డా.వై.పవన్‌కుమార్‌ని ఆదేశించారు. ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కొత్త భవనంలో మాతా శిశు వవైద్య సేవలు, ఎక్స్ రే, ల్యాబ్ ఏర్పాటు జరిగిందన్నారు. పాము కాటుకు, కుక్క కాటుకు సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. హార్ట్ ఎటాక్‌కి సంబంధించిన రూ.40వేలు విలువైన టెనెక్టప్లేస్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వవైద్యాధికారి డా.వై.పవన్‌కుమార్, ఆ.ఆశాలత, డా.అన్వేష్, డా.సిమ్రన్, డా.ఆశ్రిత, ఇన్‌ఛార్జి హెడ్ సిస్టర్ ఉమామహేశ్వరి, ఫార్మసిస్ట్ మొయినుద్దీన్, రేడియోగ్రాఫర్ వెంకటరమణ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మలేరియా నివారణ వారోత్సవాల ర్యాలీ

**సిద్ధవటం జూన్ 3ప్రభాతవార్త:**

మాధవరం ప్రైమరీ హెల్త్ సెంటర్లో జూలై 1 నుండి ప్రారంభమైన మలేరియా వారోత్సవాల్లో భాగంగా దోమల నియంత్రణ కొరకై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ర్యాలీ నిర్వహించారు మండలంలోని మాధవరం1, గ్రామం ప్రైమరీ హెల్త్ సెంటర్ నుండి ఉప్పరపల్లి, మాధవరం, 1,2,3, వార్డు గ్రామాలలో మలేరియా వారోత్సవాల్లో భాగంగా వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మాధవరం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ శివ కుమార్ మంగళవారం మాట్లాడుతూ జూన్, 1 నుండి, 30 తేదీ వరకు జరిగే మలేరియా వారోత్సవాల్లో ర్యాలీ నిర్వహించి దోమలు కుట్టడం, వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా టైఫాయిడ్, బోదకాలు వంటి జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని దోమల నియంత్రణ కొరకై మీ గృహాల పరిసర ప్రాంతాలలో దోమల నియంత్రణ కొరకై నీరు నిలువ లేకుండా ఉంచాలని నీరు నిల్వ ఉన్నచో లార్వా ఉత్పత్తి చెంది దోమల వ్యాప్తి చందే అవకాశం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య, ఎం పి హెచ్ ఓ, నాగవల్లి, సూపర్వైజర్లు, రమణయ్య, జ్యోతి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు



# భూమిలో బయల్పడిన వినాయక విగ్రహం

**పెండ్లిమర్రి, జూన్ 3, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి మండలం కొత్త గిరయపల్లె పంచాయతీ, వెల్లటూరు పొలంలోని బేతాళ ఆంజనేయస్వామి గుడికి దగ్గరలోని నడిపి సుబ్బారెడ్డి పొలంలో వినాయక విగ్రహం బయల్పడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. సుబ్బారెడ్డి తన పొలంలో ట్రాక్టరుతో సేద్యం చేయిస్తుండగా వినాయక విగ్రహం బయల్పడింది. విగ్రహాన్ని బయటకు తీసి స్థానిక ప్రజలు పూజలు చేశారు.










అన్నమయ్య జిల్లా

నందలూరు, ఓబులవారిపల్లె, గుర్రంకొండ
రైల్వేకోడూరు, రాయచోటి అర్బన్

కడప జిల్లా

మైదుకూరు అర్బన్, జమ్మలమడుగు అర్బన్,
మైలవరం, సికెదిన్నె, కొండాపురం

ఇంటర్వ్యూ తేదిలు : 09.06.2025 నుండి 15.06.2025 వరకు
మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086